www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -83 ఆదివారం 22 జూన్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



# ప్రపంచ శాంతికి యోగా దిక్సూచి..





## విశాఖ యోగా డేలో ప్రధాని మోదీ



2లో.

- ప్రపంచం సంఘర్షణలతో ఉన్నప్పుడు యోగా శాంతి మార్గం
- అంతర్గత శాంతి ప్రపంచ విధానంగా మారాలని ఆకాంక్ష
- ఆర్కే బీచ్‌లో మూడు లక్షల మందితో కలిసి ప్రధాని యోగాసనాలు

# ఎంఎల్ఎ కౌశిక్‌రెడ్డి అరెస్టు,బెయిల్

హైదరాబాద్: **జూన్21 ప్రజావినికిడి:**



క్వారీ యజమానిని బెదిరింపుల కేసులో అరెస్ట్ చేసిన కరీంనగర్ జిల్లా, హుజురాబాద్ ఎంఎల్ఎ పాడి కౌశి క్ రెడ్డికి బెయిల్ మంజూరైంది. కౌశిక్‌రెడ్డి అరెస్టు, రిమాండ్, బెయిల్‌కు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే%ౌ%శుక్రవారం అర్ధరాత్రి హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కౌశిక్ రెడ్డిని పోలీసులు క్వారీ యజమానిని బెదిరించిన కేసులో అరెస్ట్ చేశా రు. హనుమకొండలోని సుబేదారి పోలీస్ స్టేషన్లో గత నెలలో స్టేషన్ ఘనపుర్ మాజీ ఎంపిపి కట్ట మనోజ్ రెడ్డి, అతని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎంఎల్ఎపై బెదిరింపులు, మోసం తదితర సెక్షన్ల కేసులు నమోదయ్యాయి. కమలాపూర్ ప్రాంతంలోని తన క్వారీ నడవనీయకుండా అ డ్డుకొని, తనను బెదిరించి కౌశిక్‌రెడ్డి రూ.50 లక్షలు అడిగాడని, అతని బెదిరింపులకు భయపడి రూ.25 లక్షలు ఇచ్చినా మరో రూ.25 లక్షలు అడగడంతో తాను కేసు పెట్టినట్లు మనోజ్ రెడ్డి, అతని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.**మిగతాది 2లో...**

# విద్యుత్తు ఉద్యోగులకు డీఏ పెంపు!

## 1.94% పెంచిన సర్కారు.. 71 వేల మందికి లబ్ధి.. విద్యుత్తు సంస్థలపై నెలకు రూ.11 కోట్ల భారం

**హైదరాబాద్, జూన్21 ప్రజావినికిడి:**



రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. విద్యుత్తు సంస్థల్లోని ఉద్యోగులు, కార్మికులు, పింఛనుదారులకు కరవు భత్యం (డీఏ) పెంచింది. 1.944 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం డీఏ 14.074 శాతం ఉండగా.. తాజా పెంపుతో 16.018 శాతానికి చేరింది. పెరిగిన డీఏ 2025 జనవరి 1 నుంచి అమల్లోకి రానుంది. జనవరి నుంచి మే దాకా ఐదు నెలల బకాయిలను ఐదు సమాన వాయిదాల్లో చెల్లించనున్నారు. జూన్ నుంచి వేతన రూపంలో డీఏ చేతికి అందనుంది. పెరిగిన డీఏతో 71,417 మందికి లబ్ధి చేకూరనుంది. డీఏ పెంపుతో విద్యుత్తు సంస్థలపై ప్రతి నెలా రూ.11.19 కోట్ల భారం పడనుంది. శనివారం ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క డీఏ పెంపు దస్త్రంపై సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్తు రంగంలో తెలంగాణ దేశానికే దిక్సూచిగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మనిషి బతకడానికి గాలి ఎంత అవసరమో పోటీ ప్రపంచంలో ప్రతి పనికీ విద్యుత్తు కూడా అంతే అవసరమని చెప్పారు. 2023 మార్చిలో 15 వేల మెగావాట్ల గరిష్ఠ డిమాండ్ రాగా.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2025 మార్చిలో 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ వచ్చిందని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం, ఉద్యోగులు శ్రమించి విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా, నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేశామని చెప్పారు. రాబోయే రోజుల్లో విద్యుత్తు డిమాండ్ పెరగనుందని, 2029-30 నాటికి రాష్ట్రంలో 26,299మెగావాట్ల డిమాండ్ ఏర్పడనుందని, 2034-35 నాటికి 33,773 మెగావాట్లకు చేరనుందని పేర్కొన్నారు. నూతన హరిత ఇంధన విధానం-2025 తీసుకొచ్చి, 2029-30 నాటికి 20 వేల మెగావాట్ల హరిత ఇంధనం ఉత్పత్తే లక్ష్యంగా ముందుకెళు తున్నట్లు తెలిపారు. భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని భట్టి సూచించారు

# భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రాక్షాళన

## అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి

హైదరాబాద్, **జూన్21 ప్రజావినికిడి:**

భారాస ప్రభుత్వ హయాంలో భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసే పనిలో ఉన్నట్టు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ధరణితో సర్వనాశనం చేశారని అన్నారు. ఇప్పుడు అన్నీ సవరించి సక్రమమార్గంలో పెట్టే ప్రయత్నంలో ఉన్నామని అన్నారు. రెవెన్యూ సదస్సులు ముగిసిన సందర్భంగా శనివారం అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారని, దశలవారీగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. మొదటి విడత ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో, రెండో విడతలో మే 5 నుంచి 28 వరకు 28 మండలాల్లో,**మిగతాది 2లో...**



# ఈ నెల 27న కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం



ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో నీటి విడుదల ప్రధాన అజెండా

ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు నీటి కేటాయింపులపై నిర్ణయం

2లో

# ఎన్నికల సిసి ఫుటేజీ ఇవ్వడం కుదరదు

రాహుల్ డిమాండ్‌ను తోసిపుచ్చిన ఎన్నికల సంఘం



2లో

# 22వేల మంది రైతులకు రైతుభరోసా ఎగవేత

- వారికి వెంటనే రైతు భరోసా సాయం అందించాలి
- లేకుంటే 22వేల మందితో ఓఆర్ఆర్ దిగ్బంధిస్తాం
- జిన్నారం రైతు ధర్నాలో హరీష్ రావు హెచ్చరిక



2లో

# ప్రపంచ శాంతికి యోగా దిక్సూచి..

విశాఖ **జూన్21 ప్రజావినికిడి:**
విశాఖలోని ఆర్కే బీచ్‌లో మూడు లక్షల మందికిపైగా ప్రజలతో కలిసి ప్రధాని మోదీ కామన్ యోగా ప్రొటోకాల్ (సీవైపీ)లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనందం, శాంతిని పెంపొందించడంలో యోగా ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు. ఘర్షణల నుంచి సహకారానికి, ఉద్రిక్తతల నుంచి పరిష్కారానికి ప్రపంచాన్ని నడిపించడం ద్వారా యోగా శాంతిని చేకూర్చగలదని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. "దురదృష్టవశాత్తు, నేడు ప్రపంచం మొత్తం ఉద్రిక్తత, అశాంతితో సతమతమవుతోంది. అనేక ప్రాంతాల్లో అస్థిరత పెరుగుతోంది. ఇలాంటి సమయంలో యోగా మనకు శాంతి మార్గాన్ని చూపుతుంది. మానవాళి శ్వాస తీసుకోవడానికి, సమతుల్యం చేసుకోవడానికి, తిరిగి సంపూర్ణంగా మారడానికి అవసరమైన విరామ బటన్ యోగా" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.
యోగా కేవలం వ్యక్తిగత సాధన మాత్రమే కాకుండా, ప్రపంచ భాగస్వామ్యానికి మాధ్యమంగా మారాలని, ప్రతి దేశం, సమాజం యోగాను తమ జీవన విధానంలో, ప్రభుత్వ విధానంలో భాగంగా చేసుకోవాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన, యోగా కేవలం వ్యాయామం కాదని, అదొక జీవన విధానమని అన్నారు. "యోగా అంటే సరళంగా చెప్పాలంటే కలపడం. ఇది ప్రపంచాన్ని కలిపింది" అని ఆయన తెలిపారు.



### సాగర తీరంలో అపూర్వ ఘట్టం.. 'యోగాంధ్ర' గిన్నిస్ రికార్డు కైవసం

ఏపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'యోగాంధ్ర-2025' కార్యక్రమం సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పింది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం విశాఖపట్నం వేదికగా నిర్వహించిన ఈ బృహత్ యోగా ప్రదర్శన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. ఈ అపూర్వ కార్యక్రమంలో మూడు లక్షలకు పైగా ప్రజలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

విశాఖ నగరంలోని సుందరమైన రామకృష్ణ బీచ్ నుంచి భీమిలి వరకు విస్తరించిన సుదీర్ఘ మార్గంలో లక్షలాది మంది ప్రజలు ఏకకాలంలో వివిధ యోగాసనాలు వేశారు. క్రమశిక్షణతో, సమన్వయంతో సాగిన ఈ యోగా ప్రదర్శన చూపరులను అబ్బురపరిచింది. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఒకే చోట, ఒకే సమయంలో యోగా చేయడం ద్వారా గతంలో గుజరాత్‌లోని సూరత్‌లో నమోదైన రికార్డును 'యోగాంధ్ర-2025' అధిగమించడం విశేషం. ఈ భారీ జనసమీకరణతో గతంలో సూరత్‌లో 1,47,952 మందితో నెలకొల్పిన యోగా రికార్డును విశాఖ అధిగమించింది.
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించింది. ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ గిన్నిస్ రికార్డు సాధించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ కీర్తి ప్రతిష్ఠలు అంతర్జాతీయ వేదికపై మరోసారి ఇనుమడించాయి. విశాఖ సాగర తీరం ఈ చారిత్రక ఘట్టానికి సాక్ష్యంగా నిలిచింది.



### ప్రపంచ యోగా దినోత్సవం... భారతావనికి దక్కిన గౌరవం
### ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్

ప్రపంచ యోగా దినోత్సవం భారతావనికి దక్కిన గౌరవమని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పేర్కొన్నారు. రుగ్వేదం యోగా విశిష్టతను, గొప్పదనాన్ని చెబితే ... దానిని గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు విశ్వవ్యాప్తం చేశారన్నారు. యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని, విశ్వ నరుడు శ్రీ నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు యోగా దినోత్సవాన్ని "యోగా.. ఒకే భూమి, ఒకే ఆరోగ్యం" అనే థీమ్ ను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం విశాఖపట్నం సాగర తీరంలో ఏర్పాటు చేసిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "యోగా భారతీయ జీవన విధానంలో ఒక ముఖ్య భాగం. భారతీయ సనాతన ధర్మం యావత్ మానవాళికి అందించిన వరం. ఇది శరీరం.. మనసు మధ్య సంపూర్ణ సమతుల్యతను సాధించడంలో సహాయపడుతుంది. ఈ యోగా క్రియకు ఆది యోగి పరమ శివుడు ఆద్యుడు అయితే... ఆ మహా యోగాన్ని ఆది శేషుడి అంశగా పతంజలి మహర్షి యోగ శాస్త్రం రూపంలో మనందరికీ అందించారు.
౨ శ్రీ నరేంద్ర మోదీ గారే నిలువెత్తు నిదర్శనం యోగా మన సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగం. సనాతన ధర్మం తాలూకు విశిష్టతను యోగా ద్వారా ఖండాంతరాలకు చేర్చిన ఘనత శ్రీ నరేంద్ర మోదీ గారిదే. యోగా సాధకులు ఎంతటి దృఢ చిత్తాన్ని కలిగి ఉంటారో... ఒత్తిడి జయించి సంకల్ప సాధకులుగా ఎలా నిలబడతారో అన్నదానికి శ్రీ మోదీ గారే నిలువెత్తు ఉదాహరణ. యోగా డే విషయమై శ్రీ మోదీ గారి ప్రతిపాదనకు 177 దేశాలు ఆమోదం తెలిపాయి. ఆయన చొరవతోనే ప్రతి ఏడాది జూన్ 21న ప్రపంచ దేశాలు అంతర్జాతీయ యోగా దినోత్సవంగా పాటించాలని ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. శ్రీ మోదీ గారి పిలుపు మేరకు మన విశాఖ 11వ యోగా దినోత్సవ సంబరాలకు వేదిక అయ్యింది. శ్రీ మోదీ గారి సమక్షంలో, గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ చంద్రబాబు నాయుడు గారి కృషితో ప్రపంచ రికార్డుకు వేదికగా నిలిచింద"న్నారు.

### యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం: సీఎం చంద్రబాబు

యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ఒత్తిడి తగ్గి రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖపట్నంలో శనివారం జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ గవర్నర్, కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, "యోగాను భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి తెచ్చిన దార్శనిక ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు. ఆయన ఐక్యరాజ్యసమితి ద్వారా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రారంభించి, యోగాను ప్రపంచ ఆరోగ్య ఉద్యమంగా మార్చారు," అని కొనియాడారు. నేడు 175కు పైగా దేశాల్లో, 12 లక్షల ప్రదేశాల్లో 10 కోట్లకు పైగా ప్రజలు యోగా దినోత్సవంలో పాల్గొంటున్నారని తెలిపారు. జాతీయత, ప్రాంతం, మతం, భాషలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ యోగాను స్వీకరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.
యోగా వల్ల శరీరం, మనసు, ఆత్మల కలయిక జరుగుతుందని, ఇది శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నిర్వహణ, రోగనిరోధక శక్తి పెంపు, ఆత్మవిశ్వాసం, స్వీయ ఆవిష్కరణ, మానసిక ప్రశాంతత, అంతర్గత శాంతి, సంపూర్ణ శ్రేయస్సుకు



దోహదపడుతుందని వివరించారు. దీని ఫలితంగా హింస తగ్గి శాంతి నెలకొంటుందని అభిప్రాయపడ్డారు. కృత్రిమ మేధ (ఏఐ)తో సహా సాంకేతిక పరిజ్ఞానం యోగాను మరింత అందుబాటులోకి తెచ్చిందని చంద్రబాబు తెలిపారు.ప్రధాని మోదీ స్ఫూర్తితో రాష్ట్రంలో నెల రోజుల పాటు యోగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించామని, ఇందులో భాగంగా 1.44 లక్షల మంది యోగా శిక్షకులకు శిక్షణ ఇచ్చి, 1.4 లక్షల ప్రదేశాలలో 2.17 కోట్ల మందికి పైగా భాగస్వాములను నమోదు చేశామని సీఎం వివరించారు. ఒక్క విశాఖపట్నంలోనే నగరం నుంచి భోగాపురం వరకు 28 కిలోమీటర్ల మేర 3 లక్షల మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని, మొత్తం 1.7 కోట్ల సర్టిఫికేట్లు జారీ చేశామని వెల్లడించారు. నిన్న 22,122 మంది గిరిజన విద్యార్థులు ఏకకాలంలో సూర్యనమస్కారాలు చేసి గిన్నిస్ రికార్డు సాధించడం గర్వకారణమని, వారికి అభినందనలు తెలిపారు.

### ప్రజల భాగస్వామ్యంతోనే యోగా డే విజయం

రాష్ట్రవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలు విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో సీఎం చంద్రబాబు విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయంలో మంత్రులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా విశాఖపట్నంతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో యోగా దినోత్సవం జరిగిన తీరుపై ఈ సమావేశంలో చర్చించారు.
యోగా దినోత్సవం ఇంతటి ఘన విజయం సాధించడం పట్ల సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సహకారం, వారి క్రియాశీల భాగస్వామ్యం, అన్ని ప్రభుత్వ విభాగాల సమన్వయంతోనే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. ఇలాంటి ఒక మంచి కార్యక్రమంలో ఇది గొప్ప ముందడుగు అని ఆయన వ్యాఖ్యానించారు.
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయడంలోనూ, పలు ప్రపంచ రికార్డులు సాధించడంలోనూ కీలక పాత్ర పోషించిన మంత్రులు, శాసనసభ్యులు, ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులను సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరించి కార్యక్రమాలను విజయవంతం చేసిన తీరును ఆయన ప్రశంసించారు.
యోగా దినోత్సవం రోజున అర్ధరాత్రి 2 గంటల నుంచే ప్రజలు కార్యక్రమ స్థలాలకు తరలిరావడం తమను ఆశ్చర్యానికి గురిచేసిందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా విశాఖపట్నంలో నిర్వహించిన ప్రధాన కార్యక్రమంలో 3 లక్షల మందికి పైగా ప్రజలు ఉత్సాహంగా యోగా సాధనలో పాల్గొనడంపై ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు.
కార్యక్రమంలో పాల్గొన్న వారి సంఖ్యను కచ్చితంగా లెక్కించేందుకు ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ స్కానింగ్ విధానం అద్భుతమైన ఫలితాలను ఇచ్చిందని మంత్రులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సాంకేతిక పరిజ్ఞానంతో హాజరు లెక్కింపు పక్కాగా జరిగిందని వారు తెలిపారు.

### మంత్రి లోకేశ్‌కు ప్రత్యేక ప్రధాని అభినందనలు



విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలు విజయవంతంగా ముగియడం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ చూపిన చొరవ, కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.
యోగా దినోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను గత నెల రోజులుగా మంత్రి లోకేశ్ వ్యక్తిగతంగా పర్యవేక్షించారని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఆయన నిరంతర పర్యవేక్షణ వల్లే కార్యక్రమాలు ఇంతటి ఘన విజయం సాధించాయని ప్రశంసించారు. యోగాను కేవలం వ్యాయామంగా మాత్రమే కాకుండా, ఒక సామాజిక వేడుకగా ఎలా నిర్వహించవచ్చో లోకేశ్ చేసి చూపించారని కొనియాడారు.
అంతేకాకుండా, 'యోగాంధ్ర' పేరిట చేపట్టిన కార్యక్రమాల ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడంలో లోకేశ్ సఫలీకృతులయ్యారని ప్రధాని మోదీ ప్రశంసించారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు సామాజిక ఐక్యతను కూడా సాధించవచ్చని ఈ కార్యక్రమాల ద్వారా నిరూపితమైందని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖలో జరిగిన యోగా దినోత్సవ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

---

## ఈ నెల 27న కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం

న్యూఢిల్లీ **జూన్21 ప్రజావినికిడి:**తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి ఒక కీలక పరిణామం చోటు చేసుకోనుంది. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) ఈ నెల 27వ తేదీన ప్రత్యేకంగా సమావేశం కానుంది. త్వరలో ప్రారంభం కానున్న ఖరీఫ్ వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సమావేశంలో ప్రధానంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఖరీఫ్ సీజన్ అవసరాల నిమిత్తం నీటి విడుదలపై చర్చించి కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుత సంవత్సరంలో ఇరు రాష్ట్రాల వాటాలు, ప్రాజెక్టులలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, తాగునీటి అవసరాలు పోను సాగునీటికి ఎంత కేటాయించాలనే అంశాలపై అధికారులు కూలంకషంగా చర్చించనున్నారు. ఈ మేరకు కేఆర్ఎంబీ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నీటిపారుదల శాఖ అధికారులకు సమాచారం ఇచ్చింది. రెండు రాష్ట్రాల అధికారులు తమ తమ రాష్ట్రాల అవసరాలు, డిమాండ్లను ఈ సమావేశంలో బోర్డు ముందు ఉంచనున్నారు.

## భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

మూడో విడతలో ఈనెల 3 నుంచి 20 వరకు మూడో విడతలో సదస్సులు నిర్వహించినట్లు వివరించారు. ఈ మూడు విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించగా 8.58 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి తెలిపారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67వేలు, భద్రాద్రి కొత్తగూడెంలో 61వేలు, వరంగల్‌లో 54 వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 48వేలు, నల్గొండలో 42 వేల దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులకు ముందురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులు ఇచ్చామని, ఎమ్మార్వోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఎలాంటి రుసుము లేకుండా దరఖాస్తులను స్వీకరించారని వివరించారు. స్వీకరించిన వాటికి రశీదులు అందజేయడం జరిగిందని, వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. మిగిలిన వాటిని కూడా త్వరితగతిన ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## ఎంఎల్ఎ కౌశిక్‌రెడ్డి అరెస్టు,బెయిల్

ఈ కేసు కొట్టివేయాలంటూ కౌశిక్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ ముందుకు సాగాలని ఆదేశిస్తూ ఎంఎల్ఎ వేసిన కేసును హైకోర్టు కొద్దిరోజుల క్రితం కొట్టివేసింది. ఈ క్రమంలో దుబాయ్ వెళుతున్న పాడి కౌశిక్ రెడ్డిని శుక్రవారం అర్ధరాత్రి పోలీసులు అదుపులోకి తీసుకొని హనుమకొండకు తీసుకొని వచ్చారు. సుబేదారి పోలీస్టేషన్లో ఉదయం నుం చి ఉంచి, మధ్యాహ్నం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రి లో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం కాజీపేటలోని రైల్వే కోర్టులో హాజరుపరిచారు. సుబేదారి సిఐ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు న్యా యమూర్తి ఎదుట ఎంఎల్ఎను హాజరుపరచి రిమాం డ్ రిపోర్టు దాఖలు చేశారు. పాడి కౌశిక్ రెడ్డి తరఫున న్యాయవాదులు సహోదర రెడ్డి, వద్దిరాజు గణేష్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. హైదరాబాద్ నుం చి కొందరు న్యాయవాదులు కూడా వచ్చారు. ము ద్దాయి తరఫున బెయిల్ పిటిషన్‌పై న్యాయవాదుల వాదనలు రెండు గంటల పాటు వాదనలు కొనసాగాయి. అనంతరం బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్లు న్యాయమూర్తి ప్రకటించి కౌశిక్ రెడ్డికి 14 రోజులు రిమాండ్ విధించారు.

## ఎన్నికల సిసి ఫుటేజీ ఇవ్వడం కుదరదు

### రాహుల్ డిమాండ్‌ను తోసిపుచ్చిన ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ, **జూన్21 ప్రజావినికిడి:**
మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని బహిర్గతం చేయాలంటూ ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్లపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) స్పందించింది. అటువంటి చర్య చట్టవిరుద్ధమని, ఓటర్ల గోప్యతకు భంగం కలిగించడమే అవుతుందని స్పష్టం చేసింది.
గత ఏడాది మహారాష్ట్రలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, పోలింగ్ సమయంలో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ సహా ఇతర ప్రతిపక్ష పార్టీలు ఆరోపణలు గుప్పించాయి. ఈ క్రమంలోనే, పోలింగ్‌కు సంబంధించిన 45 రోజుల సీసీటీవీ ఫుటేజీని బయటపెట్టాలని డిమాండ్ చేశాయి. "2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికలతో పాటు, మహారాష్ట్ర సహా అన్ని రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు చెందిన ఓటరు జాబితాలను విడుదల చేయాలి. అలాగే, మహారాష్ట్ర ఎన్నికల సీసీటీవీ




ఫుటేజీని కూడా ఈసీ బహిర్గతం చేయాలి" అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇటీవల డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల నేపథ్యంలో ఎన్నికల సంఘం తన వైఖరిని స్పష్టం చేసింది. "సీసీటీవీ ఫుటేజీ ద్వారా ఒక సమూహాన్ని లేదా ఓటర్‌ను తేలికగా గుర్తించే అవకాశం ఉంటుంది. దీనిని బహిర్గతం చేస్తే, ఓటు వేసినవారు, వేయనివారు కూడా సామాజిక వ్యతిరేక శక్తుల నుంచి ఒత్తిడికి గురయ్యే ప్రమాదం ఉంది. ఓటర్లను బెదిరించేందుకూ ఆస్కారం ఉంటుంది. కాబట్టి, ఈ ఫుటేజీని బయటపెట్టడం నిబంధనలకు విరుద్ధం. అలా చేయడం వల్ల చట్టపరమైన సమస్యలు కూడా తలెత్తవచ్చు. ఈ వీడియోలు కేవలం అంతర్గత పర్యవేక్షణ కోసం మాత్రమే ఉద్దేశించినవి. ఎన్నికల వివాదాలకు సంబంధించి ఏదైనా న్యాయస్థానం కోరితే, అప్పుడు మాత్రమే ఆ వివరాలను కోర్టుకు అందజేస్తాం" అని ఎన్నికల సంఘం వివరించింది.
ఇదిలా ఉండగా, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సీసీటీవీ, వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీ, ఫోటోగ్రఫీ డేటాను 45 రోజుల తర్వాత తొలగించవచ్చని ఈసీ ఇటీవల తెలిపింది. ఎన్నికలపై 45 రోజుల్లోగా ఎలాంటి ఫిర్యాదులు గానీ, కోర్టు కేసులు గానీ నమోదు కాకపోతే, ఆ ఫుటేజీలను తొలగించాలని ఆదేశించింది. ఎన్నికల సరళి వీడియోలు దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఈ మేరకు ఆయా రాష్ట్రాల ఎన్నికల అధికారులకు సూచనలు జారీ చేసింది.

## 22వేల మంది రైతులకు రైతుభరోసా ఎగవేత

సంగారెడ్డి **జూన్21 ప్రజావినికిడి:** రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు ఇవ్వకపోతే ఓఆర్ఆర్‌ను దిగ్బంధం చేస్తామని బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు హెచ్చరించారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో 22 వేల మంది రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వలేదన్నారు. 22 వేల మంది రైతు కుటుంబాలతో ఓఆర్ఆర్ పై వంటావార్పు చేసి బంద్ చేస్తామని ప్రకటించారు. శనివారం సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన జిన్నారంలో ఏర్పాటు చేసిన రైతుల మహా ధర్నాలో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా డబ్బులు ఇచ్చే వరకు బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ఏర్పాటు చేసి, వారిని ఆర్థికంగా అభివృద్ధి చేశారన్నారు. రైతుల ఆత్మహత్యలు పెరగకుండా భరోసా కలిపించారన్నారు.రైతులు వ్యవసాయ భూముల్లో పంటలు సాగు చేస్తున్నా ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు చెల్లించడం లేదన్నారు. కేసీఆర్ రైతులకు ఎకరానికి రూ.10 వేలు రైతు భరోసా డబ్బులు ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే అమలు చేయడం లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఫించన్ నెలకు రూ.2 వేలు ఇవ్వగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.4వేలు ఇస్తామని హామీ ఇచ్చారని.. ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలలో రైతులకు వ్యవసాయం కోసం 24 గంటలు నాణ్యమైన కరెంట్ సరఫరా చేసిందన్నారు. కరెంట్ కోతలు లేకుండ సరఫరా చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంట్ కోతలు ప్రారంభమైన్నాయని ఆరోపించారు. అనుముల రేవంత్‌రెడ్డి కాదు కోతల రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. పటాన్‌చెరు ప్రాంతంలో వ్యవసాయం చేసుకుంటున్న రైతులు పంటలు సాగు చేసేందుకు అప్పులు చేసుకోనే పరిస్థితి వచ్చిందన్నారు. రైతుల కుటుంబాలు అప్పుల పాలు కావడం జరిగిందన్నారు. రైతు భరోసాను ఎన్నిక భరోసాగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఉండడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను అందరికి ఇస్తామని ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యాసంగిలో రైతులకు రైతు భరోసా డబ్బులు వేయలేదని, మండలంలో ఒక్క గ్రామంలో ఉన్న రైతులకు వేశారన్నారు . ఓట్లు కోసం రైతు బంధు పథకంలో డబ్బులు వేస్తామని ప్రకటన చేశారని ఆరోపించారు. ఒక రైతుకు రాష్ట్ర ప్రభుత్వం రైత భరోసా డబ్బులు రూ. 12 వేలు బాకి ఉందని, ముందుగా రైతులకు బాకీ ఉన్న రూ.12 వేలు వేయాలని డిమాండ్ చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
ఆదివారం 22 జూన్ 2025

# జైపూరి కాలనీ ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవం..

## పాల్గొన్న రంగారెడ్డి జిల్లా బిజెపి నాయకురాలు పద్మా రెడ్డి..







**ప్రజావినికిడి,(నాగోల్):**
నాగోల్ డివిజన్ లోనిజైపురి కాలని ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవం నాగోల్ డివిజన్ పరిధిలోని మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల జైపురి కాలనీ పాఠశాలలో రంగా రెడ్డి జిల్లా బిజెపి నాయకురాలు పద్మ రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులచే యోగాసనాలు చేయించారు.ఈ సందర్భంగా పద్మ రెడ్డి మాట్లాడుతూ,యోగా అనేది మనం ఆరోగ్యంగా ప్రశాంతంగా ఉండడం కోసం ప్రతీ ఒక్కరూ ప్రతి రోజూ తప్పని సరిగా చేయాలని మీ తల్లి దండ్రులతో కూడా చేయించాలని కోరారు. విద్యాసాగర్ మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతో పాటు అన్ని విషయాలు తెలియజేస్తూ మంచి నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. రోజు ఉదయం యోగ సాధన చేయాలని తెలిపారు. విద్యార్థులకు మొక్కల పెంపకం ప్రాధాన్యాన్ని తెలియ జేస్తూ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. బాగా చదివే విద్యార్థులకు బహుమతులు పంచి పెట్టారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,ప్రభుత్వ ఆదేశానుసారం మన పాఠశాల లో యోగ దినోత్సవం నిర్వహిస్తున్నామని ప్రతీ సంవత్సరం యోగ దినోత్సవం సందర్భంగా పాఠశాలకు వచ్చి విద్యార్థులకు యోగాసనాలపై అవగాహన కల్పించడానికి వస్తున్నందుకు ధన్య వాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సేవకులు బ్రహ్మానంద రెడ్డిఆరోగ్య భారతీ ట్రస్టు సభ్యులు విద్యా సాగర్ శివ శంకర్ ఉపాధ్యాయులు గాయత్రి రామా దేవి అంగన్వాడీ ఉపాధ్యాయురాలు లలిత విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్జీకే రేణుకా ఎల్లమ్మ ఆలయ పునర్ నిర్మాణానికి తోడ్పాటు అందిస్తా

## : పోచారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సామల సందీప్ రెడ్డి..



**ప్రజావినికిడి,(ఘట్ కేసర్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో ఉన్న శ్రీ రేణుకా ఎల్లమ్మ ,నల్ల పోచమ్మ దేవాలయాల అభివృద్ధి కోసం తోడ్పాటు అందిస్తానని పోచారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సామల సందీప్ రెడ్డి అన్నారు . ఆర్జీకే యువజన నాయకులు శివ చౌదరి ఆహ్వానం మేరకు ఆర్జీకే ఎల్లమ్మ ,పోచమ్మ ల ఆలయాలకు విచ్చేసిన సందీప్ రెడ్డి కి ఆలయ కమిటీ అధ్యక్షుడు బోదాస్ సురేష్,ప్రధాన కార్యదర్శి కొమ్ము ప్రశాంత్ ల నేతృత్వంలో ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సందీప్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్జీకే కాలనీలో ఎల్లమ్మ, పోచమ్మ ఆలయాల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు సామల కొండల్ రెడ్డి,నెల్లుట్ల సత్యనారాయణ, సామల సత్తిరెడ్డి, సామల విజయభాస్కరరెడ్డి లతో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాజీవ్ గృహకల్ప రేణుకా ఎల్లమ్మ ఆలయ పునర్ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తా

## : పోచారం మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి..



**ప్రజావినికిడి,(ఘట్ కేసర్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో ఉన్న శ్రీ రేణుకా ఎల్లమ్మ ,నల్ల పోచమ్మ దేవాలయాల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని పోచారం మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి పేర్కొన్నారు. యువజన నాయకులు శివ చౌదరి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బోదాస్ సురేష్,ప్రధాన కార్యదర్శి కొమ్ము ప్రశాంత్ ల నేతృత్వంలో ఆలయ కమిటీ సభ్యులు మెట్టు బాల్ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ, అతిపెద్ద కాలనీ అయిన రాజీవ్ గృహకల్ప కాలనీలో ఎల్లమ్మ,పోచమ్మ ఆలయాల నిర్మాణానికి కాలనీ పెద్దలు, యువజన నాయకులు ముందుండి కృషి చేయడం అభినందనీయం అని అన్నారు.ఆలయ పునర్నిర్మాణంలో తాను కూడా అండగా ఉంటానని హామీ ఇచ్చి ఆలయ కమిటీ ముందస్తు ఖర్చుల కోసం తాత్కాలిక ఆర్థిక సహాయాన్ని బాల్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి :కౌలే జగన్నాథం





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 14వ వర్ధంతి వేడుకలు అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఎల్బీనగర్ చౌరస్తాలోని మహనీయుల కూడలిలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొరకు ప్రొఫెసర్ జయశంకర్ అహర్నిశలు కృషి చేశారని అన్నారు.నీళ్లు నిధులు నియామకాల కొరకు ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో పాలకులు పదవులు అనుభవిస్తున్నారే తప్ప తెలంగాణ రాష్ట్రం కొరకు పాటుపడ్డ ప్రొఫెసర్ జయశంకర్ శ్రీకాంత్ చారిలను విస్మరించడం శోచనియమన్నారు.ఏ రాజకీయ నాయకులు కూడా ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నివాళులర్పించకపోవడం చాలా బాధాకరమని వారు అన్నారు.ప్రతి ఒక్కరు జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు పట్నాల సావిత్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగా చారి, రాష్ట్ర కోశాధికారి ఆవంచ మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బంగారు నందు జన్మదిన వేడుకలు..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**సామాజిక కార్యకర్త బంగారు నందు జన్మదిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బట్టె రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కుంట్లూర్ లోని బంగారు నందు నివాసంలో తన జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. బంగారు నందు తన జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని అతడు చేసే సామాజిక సేవ మరింత విస్తరింప చేయాలని రాజ్ కుమార్ సూచించారు. ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే విధంగా భగవంతుడు శక్తి యుక్తులను ప్రసాదించాలని అన్నారు.బంగారు నందు సంపూర్ణ ఆరోగ్యంతో సుఖ సంతోషాలతో వేదజిల్లాలని రాజ్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో తట్టిఅన్నారం ఆర్కె నగర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ మండల కోటేశ్వరరావు పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ బొర్రా శ్రీకాంత్,రామాటేంకి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవోస్ ప్రతినిధులు..



**ప్రజావినికిడి, (నాంపల్లి):**
హైదరాబాద్ జిల్లా నూతన కలెక్టర్ ను టీఎన్జీవోస్ ప్రతినిధులు శనివారం నాడు మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా యూనియన్ చేపడుతున్న సామాజిక కార్యక్రమాలను కలెక్టర్ వివరించారు. రక్తదానం,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ,ఉద్యోగుల కోసం క్రీడా పోటీల నిర్వహణ వంటి కార్యక్రమాల గురించి తెలిపారు.ఈ సందర్భంగా యూనియన్ చేపడుతున్న కార్యక్రమాలను తెలుసుకున్న కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రగతికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కుమార్,యూనియన్ కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్,అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్ కుమార్,కార్యవర్గ సభ్యులు సుజాత, గీత,ఖలీద్ అహ్మద్, ముఖీమ్ ఖురేషి తదితరుల ఉన్నారు.

# యోగాతో సుదీర్ఘకాలం జీవించవచ్చు

## షాద్ నగర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి..

## వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమం..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**యోగాతో సుదీర్ఘకాలం మనిషి జీవించవచ్చని షాద్ నగర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి తెలిపారు.ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా షాద్ నగర్ డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ ఆఫీసులో డాక్టర్ బి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి విజయలక్ష్మి హెల్త్ స్టాఫ్ తో యోగా ఆసనాలు చేయించి, ప్రతి వ్యక్తి ప్రతిరోజు యోగా చేయడం వల్ల మానసికంగా శారీరకంగా ఆరోగ్యపరంగా దృఢపడుతారు అని తెలియజేశారు. ప్రతిరోజు ప్రతి మనిషి నడక నడవడం వలన, ధ్యానం చేయడం, ప్రాణాయం చేయడం, అలోమా.. విలోమా చేయడం వలన, మనిషి యొక్క ఆరోగ్యం మెరుగు పడడమే కాకుండా , జీవితం యొక్క లైఫ్ పొడిగించబడుతుంది అనీ తెలియజేశారు. అందువలన ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు శారీరక యోగాసములతో పాటు ధ్యానం కూడా చేయాలని తెలియజేశారు. తదుపరి హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ ప్రతి రోజు ఆరోగ్యంగా ఉండాలంటే తప్పకుండా వాకింగ్ చేస్తూ,యోగాసనాలు చేస్తూ,ధ్యానము తప్పకుండా చేయాలని తెలియజేశారు. యోగాసనులతోపాటు ప్రతి మనిషి 45 సంవత్సరములు దాటిన తర్వాత,తను తీసుకునే ఆహారపు అలవాటులను మార్చుకోవాలని తెలియజేశారు. 45 సంవత్సరముల తర్వాత మాంసాహారం తక్కువ చేసి శాఖాహారం ఎక్కువగా తీసుకోవాలని, ఆకుకూరలు, కూరగాయలు,పండ్లు బాగా తీసుకోవాలని జె.శ్రీనివాసులు చెప్పారు.శాకాహారము తీసుకుంటూ,జీవన శైలిని మార్చుకున్నట్లయితే ప్రతి మనిషి ఎక్కువ కాలం జీవించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు,హెల్త్ సూపర్వైజర్ అమృత, స్టాఫ్ నర్స్ వినీత, ఆసుపత్రి హెడ్నర్స్ మరియు స్టాఫ్ అన్వర్,రవికుమార్, గౌస్,ఏఎన్ఎం సుందరి ఆశలు పాల్గొన్నారు..

# ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి నిర్వహించిన

## బిఆర్ఎస్ పార్టీ మండల్ అధ్యక్షుడు మంచర్ల మోహన్ -మాజీ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్



**ప్రజావినికిడి, (శంషాబాద్):జూన్ 21,**
బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యాలయములో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్తా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింధి.ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా శంషాబాద్ మండల మాజీ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు చిన్నగండు రాజేందర్,సాలివేంద్రి వెంకట్ రెడ్డి,హన్మంత్ ముదిరాజ్,గుంటి చరణ్,రాచమల్ల రమేష్,హీరేకర్ రవి తధితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ గా

# శ్రవణ్ కుమార్ నియామకం..

### పార్టీ బలోపేతంకు కృషి చేస్తా శ్రవణ్ కుమార్..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):జూన్ 21** కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ వైస్ చైర్మన్ గా ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన గంట శ్రవణ్ కుమార్ ను నియమిస్తూ చైర్మన్ నగరి గారి ప్రీతం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రీతం మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందన్నారు.ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. ఇందిరమ్మ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరవేయాలని సూచించారు. అదేవిధంగా పార్టీ తీసుకువచ్చిన 6 గ్యారెంటీ లను ప్రజల వద్దకు విస్తృతంగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. పేదల సంక్షేమం అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన కొనసాగుతుంద న్నారు.రానున్న రోజుల్లో కొనసాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ,తాను చేసిన సేవలను గుర్తించి పార్టీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేస్తానన్నారు.పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ లను గడపగడపకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.తనపై నమ్మకం నుంచి ఎస్సి సెల్ వైస్ చైర్మన్ గా పార్టీ అధినాయకత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,బట్టి విక్రమార్క,నగరిగారి ప్రీతం కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ చైర్మన్ నగరి ప్రీతం,టిపిసిసి జనరల్ సెక్రెటరీ అచ్యుత్ రమేష్, పత్తి కుమార్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎస్సీ సెల్,బైరు చిరంజీవి యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి,ఎండి జాకీర్ డిస్టిక్ కన్వీనర్ మైనార్టీ డిపార్ట్మెంట్,అల్వాల కళ్యాణ్ ఎల్బీనగర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు యోగ చేయడం వల్ల అనారోగ్యాన్ని జయించవచ్చు

### డాక్టర్ నాయక్ -యోగాని ప్రపంచానికి అందించిన గొప్ప దేశం నా భారతదేశం వంశీకృష్ణ, వెంకట్రామ్ రెడ్డి..







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం రోజు షాద్ నగర్ పట్టణం లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ వంశీ కృష్ణ %డ% రీఛార్జ్ జిమ్ డాక్టర్ నాయక్ (మల్టీ సర్టిఫికేట్ ఫిట్‌నెస్ నిపుణుడు) %డ% డాక్టర్ అరుణ్ కుమార్ (యశోద డెంటల్ హాస్పిటల్),%డ% కౌన్సెలర్ వెంకట్రామ్ రెడ్డి సంయుక్తంగా నిర్వహించిన యోగా అవగాహన మరియు దాని ప్రయోజనాలను ప్రచారం చేస్తూ నిర్వహించారు.

వేల సంవత్సరాలనుండి సాధన చేస్తున్నటువంటి యోగ ను ప్రపంచానికి పరిచయం చేయాలని ఐక్యరాజ్య సమితి సర్వసభ సమావేశంలో విజ్ఞప్తి మేరకు, అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకోవాలని ఐక్యరాజ్య సమితి ప్రకటించిందని అన్నారు.11 సంవత్సరాలుగా ప్రపంచ వ్యాప్తంగా 175 దేశాలు జూన్ 21న అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఆచరిస్తూ అధికారికంగా నిర్వహిస్తున్నారని, కోట్లాది మంది నిర్వహణ చేస్తూ ఆరోగ్యవంతులుగా తయారవుతున్నారని, ప్రతీ భారతీయుడు గర్వించదగ్గ విషయమని అన్నారు.

యోగా అనేది భారతదేశంలో ఉద్భవించిన ఒక పురాతన శారీరక, మానసిక ఆధ్యాత్మిక అభ్యాసమని,'యోగ' అనే పదం సంస్కృతం నుండి ఉద్భవించిందని అన్నారు.

ఈ సంవత్సరం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం యోగ ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్ అనే ఇతివృత్తంతో జరుపుకోవడం జరిగిందని,ఇది వ్యక్తిగత శ్రేయస్సు మరియు గ్రహ ఆరోగ్యం విడదీయరాని విధంగా ముడిపడి ఉన్నాయనే కీలకమైన సత్యాన్ని ప్రతిధ్వనిస్తుందని అన్నారు.యోగా శరీరాన్ని బలపరుస్తుంది, మనస్సును ప్రశాంతపరుస్తుందని మరియు రోజువారీ జీవితంలో అవగాహన బాధ్యతను పెంచుతుందని అన్నారు.

ఈ బుద్ధిపూర్వకత ఆరోగ్యకరమైన మరియు మరింత స్థిరమైన జీవనశైలిని ఎంచుకోవడానికి అనుమతిస్తుందని అన్నారు.మనల్ని మనం జాగ్రత్తగా చూసుకోవడంలో, మనం భూమిని జాగ్రత్తగా చూసుకోవడం ప్రారంభిస్తాము,ఇది వసుధైవ కుటుంబకం ప్రపంచం ఒక కుటుంబం అనే శాశ్వత భారతీయ తత్వాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ బాల త్రిపుర సుందరి ప్రిన్సిపల్ సంయుక్త వైస్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి పిఈటి బాబు నర్మదా సౌజన్య షారోన్ కాలనీవాసులు పాల్గున్నారు.

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ





### దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

### దేవాలయ అభివృద్ధికి 1000 విరాళం అందజేసిన లక్ష్మి,కృష్ణారెడ్డి దంపతులు

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచి భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ,జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో,భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్,సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా పట్టణానికి చెందిన లక్ష్మి కృష్ణారెడ్డి దంపతులు దేవాలయాలు అభివృద్ధికి 1000 రూపాయల విరాళం అందజేశారు.ఈ సందర్భంగా వారికి దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్,జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్,శంకర్ గౌడ్,క్యాసెట్ శ్రీనివాస్,సుప్ప నర్సింలు,కిషన్ నాయక్,రాఘవేందర్, నారాయణ,వీర్లపల్లి కృష్ణయ్య,లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య,యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్,పద్మా వెంకటేష్,గోరియా నాయక్,కొత్త సత్తయ్య గౌడ్,శ్రీనివాస్,రమేష్, రవి,సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్,మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య,భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ దవఖాన సపోర్టింగ్ స్టాఫ్ ను కాంట్రాక్టు విధానంలో కొనసాగించండి..

**ప్రజావినికిడి,(అంబర్ పేట్):**



ఏజెన్సీల ద్వారా వేతనాలు చెల్లించడం ద్వారా సపోర్టింగ్ స్టాఫ్ ల యొక్క వేతనాలు సకాలంలో రావడం లేదని,ప్రస్తుతం నాలుగు నెలల వేతనాలుపెండింగ్ లో ఉన్నాయని అన్నారు. పీఎఫ్,ఈఎస్ఐ కూడా సరిగ్గా జమ చేయడం లేదని ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వం నేరుగా వేతనాలు ఇప్పించాలని రంగారెడ్డి జిల్లా ఎల్బి నగర్ లోని భాగ్యనగర్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్సీ కోదండరాంను కలిసి వినతి పత్రం సమర్పించి బస్తీ దవాఖాన కాంట్రాక్టు %డ% ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్అసోసియేషన్ అధ్యక్షులు మంగలపాటి సుమన్, ప్రధాన కార్యదర్శి ఖాన్ ఆంజాద్,అలీఖాన్, కన్వీనర్ మెతుకు ఉప్పలయ్య తెలిపారు. బస్తీ దవాఖానాలలో కాంట్రాక్టు విధానంలో నియామకమైన హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాలకు చెందిన బస్తీ దావఖన సపోర్టింగ్ స్టాఫ్ లను కూడా ఇటీవల ఏజెన్సీలకు అప్పగించడం జరిగిందన్నారు. సపోర్టింగ్ స్టాఫ్ అందరిని కాంట్రాక్టు విధానం లేదా కార్పొరేషన్ విధానంలో కొనసాగించుటకు ప్రభుత్వాన్ని ఆకుల శ్రీనివాస్,టి. జె.ఎస్.కన్వీనర్ కోరారు.బస్తిదవాఖాన సపోర్టింగ్ స్టాఫ్ సిబ్బంది.శ్రీలత, భానుప్రియ,పారిజాత, హారిక,మంజుల, యాదమ్మ,అనిత, సుశీల,కవిత,రవిగౌడ్, శారద,భారతి,నవీన్, బాలరెడ్డి,రత్నమాల, రౌతు నరసింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# యోగా అనేది ప్రపంచానికి అందించిన గొప్ప కానుక..

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..

### పతంజలి యోగ ఆధ్వర్యంలో షాద్ నగర్ లో అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవ వేడుకలు..






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం రోజు షాద్ నగర్ పట్టణం లో పతంజలి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యోగ సాధన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య పాల్గొన్నారు. అదేవిదంగా ఈ కార్యక్రమం లో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,సి ఐ విజయ్ కుమార్,యోగ గురువు పతంజలి సెంటర్ అధ్యక్షులు శశిధర్, గవ్వయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,ప్రియతమ నాయకులు నరేంద్రమోడీ ప్రధాన మంత్రి అయిన తరువాత వేల సంవత్సరాలనుండి సాధన చేస్తున్నటువంటి యోగ ను ప్రపంచానికి పరిచయం చేయాలని ఐక్యరాజ్య సమితి సర్వసభ సమావేశంలో విజ్ఞప్తి మేరకు, అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకోవాలని ఐక్యరాజ్య సమితి ప్రకటించిందని అన్నారు.11 సంవత్సరాలుగా ప్రపంచ వ్యాప్తంగా 175 దేశాలు జూన్ 21న అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఆచరిస్తూ అధికారికంగా నిర్వహిస్తున్నారని, కోట్లాది మంది నిర్వహణ చేస్తూ ఆరోగ్యవంతులుగా తయారవుతున్నారని, ప్రతీ భారతీయుడు గర్వించదగ్గ విషయమని అన్నారు.యోగా అనేది భారతదేశంలో ఉద్భవించిన ఒక పురాతన శారీరక, మానసిక ఆధ్యాత్మిక అభ్యాసమని,'యోగ' అనే పదం సంస్కృతం నుండి ఉద్భవించిందని అన్నారు.ఈ సంవత్సరం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం యోగ ఫర్ వన్ హెల్త్ వన్ ఎర్త్ అనే ఇతివృత్తంతో జరుపుకోవడం జరిగిందని,ఇది వ్యక్తిగత శ్రేయస్సు మరియు గ్రహ ఆరోగ్యం విడదీయరాని విధంగా ముడిపడి ఉన్నాయనే కీలకమైన సత్యాన్ని ప్రతిధ్వనిస్తుందని అన్నారు.యోగా శరీరాన్ని బలపరుస్తుంది, మనస్సును ప్రశాంతపరుస్తుందని మరియు రోజువారీ జీవితంలో అవగాహన మరియు బాధ్యతను పెంచుతుందని అన్నారు.

ఈ బుద్ధిపూర్వకత ఆరోగ్యకరమైన మరియు మరింత స్థిరమైన జీవనశైలిని ఎంచుకోవడానికి అనుమతిస్తుందని అన్నారు.మనల్ని మనం జాగ్రత్తగా చూసుకోవడంలో, మనం భూమిని జాగ్రత్తగా చూసుకోవడం ప్రారంభిస్తాము ఇది వసుధైవ కుటుంబకం ప్రపంచం ఒక కుటుంబం అనే శాశ్వత భారతీయ తత్వాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమం లో మల్చ లం మురళి,జె నర్సింహా, యోగ గురువు రామ్ చంద్రయ్య కేశంపేట సి ఐ,షాద్ నగర్ టౌన్ సి ఐ పోలీస్ డిపార్ట్మెంట్ వాళ్ళు కూడా పాల్గొన్నారు.అనంతరం యోగ గురువులను ఘనంగా సన్మానించారు.

# ఘనంగా 11అంతర్జాతీయ యోగ దినోత్సవం

### కేశంపేట్ మండలం పోమలపల్లి గ్రామంలో గల వేంకటేశ్వర స్వామి ఆలయప్రాంగణంలో యోగ ఆసనాలు..



**ప్రజావినికిడి, (కేశంపేట్):**భారతీయ జనతా పార్టీ కేశంపేట మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షురాలు రోల్ల రాధిక మండల మాజీ అద్యక్షులు రొల్లు రఘురాం గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కంచుకోట మహేష్, మండల యోగ కార్యక్రమ కన్వీనర్ పాలాది శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కంచుకోట నరసింహ, బాయిగడ్డ ఐలయ్య, బండ వెంకటేష్, కల్వకోల్ తిరుపతి, వెంకటేశ్వర్ జీ, మణికంఠ,జైపాల్ రెడ్డి, శానముని రాజు, సాటు శ్రీకాంత్, గ్రామస్థులు పాల్గొనడం జరిగింది.

# సుల్తాన్ పల్లి లో జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.

### మాజీ వార్డ్ సభ్యులు కె.విరా చారి.

### బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వై. వెంకటేష్ ముదిరాజ్




ప్రజావినికిడి, (శంషాబాద్):రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామంలో మాజీ వార్డ్ సభ్యులు కె.విరాచారి, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వై. వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. స్వరాష్ట్రమే లక్ష్యంగా తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయులు, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ.. సుల్తాన్ పల్లిలో జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కృషిచేసిన గొప్ప మేధావి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అన్నారు.ఉద్యమంలో మేధావి వర్గాన్ని ప్రభావితం చేసి రాష్ట్ర ఆవిర్భావానికి తన జీవితాంతం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వై.సుధాకర్, కే. నర్సింహా, వై.నర్సింహా, ఎన్.శివ,కే. శ్రీకాంత్, కుమార్,సి హెచ్.దీపక్,బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ దిక్సూచి ప్రొఫెసర్ జయశంకర్ సార్

### తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం షాద్ నగర్ చైర్మన్ పి.వెంకట్ రాంరెడ్డి

**తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ సార్ కు ఘన నివాళి**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** తెలంగాణ తొలి ఉద్యమ స్ఫూర్తి స్వరాష్ట్ర ఉద్యమాన్ని ముందుండి నడిపించిన తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయ శంకర్ సార్ వర్ధంతి సందర్భంగా షాద్ నగర్ ఎంపీడీవో కార్యాలయం ముందు ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూతెలంగాణ సిద్ధాంత కర్త, తెలంగాణ స్వాప్నికుడు,జీవితాంతం స్వరాష్ట్ర సాధన కోసం తపించి తన జీవితాన్ని తెలంగాణ సాధన కొరకు అంకితం చేసిన మహామనిషి , తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని ఆయన సేవలను కొనయాడారుజయ శంకర్ సార్ ఆశయ సాధన లో భాగంగా తెలంగాణ ఉద్యమ కారుల కు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ను నెరవేర్చాలి అని వెంకట్ రాంరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారులు వెంకట్రాం రెడ్డి, ఏ శ్రీనివాస్ రెడ్డి,ఆర్ల యాదయ్య,జాంగారి రవి,దొడ్డి రవీందర్, శరత్ కృష్ణ,పద్మారం వెంకటేష్ యాదవ్,రవి కుమార్ గౌడ్, రావుఫ్ ,అశోక్ రెడ్డి,సురేష్, బీరప్ప,చంద్ర శేఖర్, సలీం,సునీల్ రెడ్డి,మల్లేష్, ఎల్లోజీ,కృష్ణ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం శుభాకాంక్షలు

**కొత్తూరులో ఘనంగా యోగా దినోత్సవం పాల్గొన్న యోగ గురువు అమడాపురం నరసింహా గౌడ్**





**ప్రజావినికిడి,(కొత్తూరు):** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఈ రోజుకొత్తూరు మండల మున్సిపల్ రురల్ అధ్యక్షులు రణధీర్ గౌడ్,అతపురం మహేందర్ రెడ్డి మరియు కొత్తూరు మండల యోగ కన్వీనర్ గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి యోగ గురువు బిజెపి పార్లమెంట్ కో కన్వినర్.
అమడాపురం నరసింహ గౌడ్ మట్లాడుతూ,
కొత్తూర్ మున్సిపాలిటీ కొత్తూర్ రూరల్ బిజెపి శాఖల ఆధ్వర్యంలో పపిరస్ పోర్టల్ లో నిర్వహించిన యోగ డే కార్యక్రమంలో పాల్గొని యోగ యొక్క ప్రాముఖ్యతను ఇది చేయడం వలన కలిగే ప్రయోజనాలను వివరించడం జరిగింది యోగా చేయడం వలన శారీరకంగా మానసికంగా భావోద్వేగ పరంగా సామాజిక ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పొందుతారని అనేక దీర్ఘకాలిక రోగాలు నేటి యాంత్రిక జీవన శైలి వలన కలిగే మానసిక ఒత్తిడి షుగర్ బిపి ఆర్థరైడ్ గుండె జబ్బులు వంటివి దూరం కాబడుతాయని తెలుపడం జరిగింది సాత్విక ఆహారం తీసుకోవడం యోగా విద్యను తన దైనందిన జీవితం లో ఒక భాగంగా చేసుకుని క్రమం తప్పకుండా సాధన చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతారని భారతదేశం ప్రపంచానికి అందించిన ఒక గొప్ప వరం యోగ కావున మనదైనటువంటి యోగాను అభ్యసించి మనిషి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని వివరించడం జరిగింది. ఆరోగ్యమే మహాభాగ్యం. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ మంగలి రమేష్ సీనియర్ నాయకులు ప్రతాపరెడ్డి మున్సిపల్ మాజీ అధ్యక్షులు నాగరాజు చారి దాసరి గణేష్ ,జోళ్ళు కుమార్ యువ మోర్చా అధ్యక్షులు అంబటి శ్రీశైలం మున్సిపల్ యువమోర్చా అధ్యక్షులు శ్రీశైలం భైరమోని నర్సింహ తుప్పర గణేష్,అరవింద్, సురేందర్ ప్రశాంత్,విక్రమ్ రెడ్డి,వరుణ్ గౌడ్,మధు,కట్టశేఖర్,శ్రీను, శ్రీధర్,నవీన్, వనంశ్రీను,సాయి హనుమంతు నాయక్,హరీష్ మహేష్ శివ,చిటికెల ప్రవీణ్,ప్రదీప్ కుమార్, కొత్తూరు మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామానికి గౌరవం తీసుకొచ్చిన యువకుడు

**కవ్వగూడలో కుక్కల బాలు ముదిరాజ్ సేవా కార్యక్రమం**

**విద్యార్థులకు నోటుబుక్స్..పెన్నులు పంపిణీ.. గ్రామస్థుల ప్రశంసలు పొందిన సేవా భావం..**






**ప్రజావినికిడి,(శంషాబాద్):** శంషాబాద్ మండలంలోని కవ్వగూడ గ్రామంలో యువకుడు కుక్కల బాలు ముదిరాజ్ శనివారం ఉదయం తన వార్షిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోటుబుక్స్,పెన్నులు, పెన్సిలులు,పలుకులు వంటి విద్యా సరఫరా సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశాడు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,పాఠశాల చైర్మన్ సాయిప్రియ, మహిళా సంఘం అధ్యక్షురాలు, సభ్యులు,ఉపాధ్యాయ బృందం,మాజీ ఎంపీటీసీ రొడ్డ నాగేశ్, మాజీ వార్డ్ సభ్యులు రొడ్డ సత్తయ్య, మామిళ్ల కృష్ణ,రొడ్డ రాజు,ప్రభాకర్,నవీన్, విద్యార్థులు,బాలు ముదిరాజ్ మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కుక్కల బాలు ముదిరాజ్ మాట్లాడుతూ, గ్రామంలో చదివే ప్రతి విద్యార్థికి చిన్నవయసులోనే ప్రోత్సాహం అవసరం. మంచి విద్య ద్వారా వారు జీవితంలో ఎదిగి,మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి.ఆ ఆశయంతోనే ప్రతి సంవత్సరం నా వంతు సాయంగా ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నాను.ఇది నా బాధ్యతగా భావిస్తున్నాను అని అన్నారు.ప్రతి సంవత్సరం విద్యార్థులకు అవసరమైన విద్యాసామాగ్రి అందించి,వారి లోనున్న సత్తాను వెలికి తీయాలనే సంకల్పంతో బాలు చేస్తున్న ఈ ప్రయత్నాన్ని గ్రామ ప్రజలు హృదయపూర్వకంగా అభినందించారు. ఈ యువకుడి సేవా దృక్పథం అందరికి ఆదర్శంగా నిలవాలి. గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చే యువత అవసరం.బాలు ముదిరాజ్ తలపెడుతున్న విద్యా పట్ల ఆత్మీయత అభినందనీయం"అని గ్రామ పెద్దలు తెలిపారు.చిన్న వయసులోనే పెద్ద మనసుతో సేవలో ముందుంటూ, గ్రామానికే గౌరవం తీసుకొస్తున్న బాలు ముదిరాజ్ సేవా పయనం యువతకు ప్రేరణగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు.

# ప్రతిరోజు యోగా చేద్దాం..ఆరోగ్యంగా ఉందాం

**బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి..**

**కొందుర్గులో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు..**



**ప్రజావినికిడి,(కొందుర్గు):** మండల కేంద్రంలో మండల యోగా ఇన్చార్జి కొమరబండ శ్రీశైలం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ, తనువు,మనసు, ఆత్మను ఏకం చేసే శక్తి కేవలం యోగాకు మాత్రమే ఉందని, నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారత దేశ వారసత్వ సంపద అయిన యోగాను విశ్వవ్యాప్తం చేశారని, నేడు ప్రపంచంలోని 182 దేశాలలో యోగ అధికారికంగా నిర్వహించబడుతుందని అన్నారు.ప్రజలను యోగాపట్ల చైతన్యవంతులను చేసి ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారు చేయుటకు యోగా దోహదపడుతుందని అన్నారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా ఆరోగ్యము, ఆనందము రెండూ సిద్ధిస్తాయని,తద్వారా పౌరులు దైనందిన కార్యక్రమాలలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు వెళ్లవచ్చునని సూచించారు. యోగాయే శరీరానికి దివ్య ఔషధమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ గుండేటి శివారెడ్డి,బోయ శంకర్, బలవంత్ రెడ్డి,శ్రీశైలం పటేల్,బోయ అశోక్, చెన్నయ్య,రఘునాథ్ రెడ్డి, సురేష్,వీరణ్ణ, శేఖర్,శ్రీనివాస్,గణేష్, నరేందర్,బీజేవైఎం నాయకులు యాదయ్య,యాదగిరి, వంశీ, విక్రం,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# చద్దన్నం తింటే సంపూర్ణ ఆరోగ్యం

### షాద్ నగర్ లో రోడ్డుపై చద్దన్నం నిర్వాహకులను అభినందించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

**సామలు,కొర్రలు చిరుధాన్యాలతో తయారుచేసిన లడ్డులను కొనుగోలు చేసిన ఎమ్మెల్యే..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నేటి ఆధునిక కాలంలో ఆహారపు అలవాట్లు పూర్తిగా మారిపోయాయనీ ఇప్పటికీ చాలామంది చద్దన్నం తిని ఎంతో ఆరోగ్యంగా ఉంటారన్న విషయాలను తరచూ వింటున్నామని పెద్దల మాట చద్దన్నం మూట అని అందుకే నానుడి వచ్చిందంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు సమీపంలో రోడ్డుపై చద్దన్నం చిరు హెూటల్ ను నిర్వహిస్తున్న వారిని చూసి ఎమ్మెల్యే శంకర్ వారి వద్దకు వెళ్లారు.చద్దన్నం ఎలా తయారు చేస్తున్నారని ఏమేమి ఇక్కడ లభిస్తాయని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. చద్దన్నం తోపాటు సామలు కొర్రలు తదితరాలతో తయారుచేసిన వంటకాలు అదేవిధంగా లడ్డూలు ఇక్కడ లభిస్తాయని వారు తెలుపగా ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. చద్దన్నం ఎంతో ప్రాముఖ్యత గలదని ఎమ్మెల్యే శంకర్ ఈ సందర్భంగా తెలిపారు. చిన్నప్పుడు గ్రామాల్లో అందరూ చద్దన్నమే తినేవారని గుర్తు చేశారు.చద్దన్నం తినడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని తెలిపారు.అక్కడక్కడ చూస్తుంటాం.. ప్రస్తుతం 50 దాటి 60 ఏళ్లు వచ్చాయంటే ఏదో ఒక అనారోగ్య సమస్యతో ఆసుపత్రి చుట్టు తిరిగే వాళ్లు కనిపిస్తుంటారనీ దీనికి కారణం గతంతో పోలిస్తే ప్రస్తుతం ఆహారపు అలవాట్లు పూర్తిగా మారిపోవడమే అని చెప్పుకొచ్చారు. పూర్వకాలపు మనుషులు ఎక్కువ సంవత్సరాలు జీవించడానికి ఒక ఆహారం కారణంగా చెప్పుకోవచ్చనీ ఇంట్లోనే సులభంగా చేసుకునే ఆ ఆహారం వల్ల ఎంతో మేలు కలుగుతుందని ఈ సందర్భంగా చెప్పారు. ఉదయానే చద్దన్నం తినడం ఇప్పటికీ పల్లెల్లో ఉందనీ చద్దన్నం తింటే ఆరోగ్యానికి మంచిదని మన పెద్దలు ఎంతో ఇష్టంగా తింటారన్నారు. అందుకే వారు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా పుష్టిగా ఉంటారనీ చద్దన్నం తినడం వల్ల శరీరం యవ్వనంగా కనిపిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారన్నారు. ఈ సందర్భంగా అక్కడ మిల్లెట్స్ కు సంబంధించిన లడ్డూలను ఎమ్మెల్యే శంకర్ స్వయంగా కొనుగోలు చేసి ప్రజలకు, కార్యకర్తలకు, జర్నలిస్టులకు పంచిపెట్టారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం..

**మనిషి శరీరాన్ని రోగాలకు దూరం చేసేది యోగ..ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..**





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** శనివారం రోజు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సరూర్ నగర్ ప్రియదర్శిని పార్క్ వనస్థలిపురం రైతు బజార్ వెనుక ఉన్న బాంబు ట్రీ పార్క్ నందు పలు యోగాసనాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, మనిషి శరీరాన్ని రోగాలకు దూరం చేసేది యోగ. మానసిక,శారీరక పటిష్టత యోగాతో సాధ్యం అని తెలిపారు. మనకున్న సమయంలో ప్రతిరోజూ కొంత సమయం యోగకు కేటాయించుకొని,మానసిక ఒత్తిడిని తగ్గించుకొని ఆరోగ్యవంతమైన జీవితం అనుభవించాలని కోరారు. చిన్న,పెద్ద,ప్రతి ఒక్కరూ పలు యోగ ఆసనాలు చేయడం వల్ల మన శరీరానికి శక్తి రావడమే కాకుండా రోగ నిరోధక శక్తి పెరుగుతుంది తెలిపారు. అలాగే కొద్దిసేపు ఎండలో నిల్చుంటే "విటమిన్ డి" కూడా సంవృద్ధిగా లభిస్తుంది అని తెలిపారు. యోగా ద్వారా సంపూర్ణమైన ఆరోగ్యం సంరక్షణ మరియు ఏకాగ్రత పెరిగేకొద్దీ ఎక్కువ జ్ఞానాన్ని ఆర్జించవచ్చని అది మనస్సును,ఆత్మను,శరీరాన్ని ఏకం చేసే మహోన్నతన సాధనం అని అందరూ ప్రతి రోజు ఈ యొక్క యోగా ఆసనాలు అలవాటు చేసుకోవాలని అన్నారు. ప్రపంచ వైద్య శాస్త్రం కన్నా మన భారతీయ యోగ చాలా గొప్పది. ప్రతిరోజూ యోగ చేద్దాం. ఆరోగ్యవంతులుగా ఉందాం. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా.రాజశేఖర్ రెడ్డి, చింతల రవికుమార్,శ్రీశైలం యాదవ్,వరప్రసాద్ రెడ్డి,భాస్కర్ గంగపుత్ర,తిలక్ రావు,రాకేష్,అశోక్,శ్రీధర్,రవి,శివ శంకర్,మిట్ట రామ్మోహన్,సత్తిరెడ్డి యోగ గురువులు ప్రభాకర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మహిళలందరూ సామాజికంగా రాజకీయంగా ముందుకు రావాలి..

**ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షురాలు జక్కుల జలజ ఆధ్వర్యంలో రాసుమల్ల గూడలో, నాగులపల్లి లో బీసీ సేన మహిళా కమిటీల ఏర్పాటు..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ఫరూక్ నగర్ మండల పరిధిలో రాసుమల్ల గూడా, నాగులపల్లి గ్రామాల్లో మహిళా కమిటీలు ఏర్పాటు చేసిన ఫరూక్ నగర్ మండల అధ్యక్షురాలు జక్కల జలజ. బీసీ సేన ఆధ్వర్యంలో మహిళలు ముందుకు రావాలని ప్రతి గ్రామంలో మహిళా కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని ఫరూక్ నగర్ మండలంలో ప్రతిరోజు తిరుగుతూ మహిళలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి రాజకీయంగా సామాజికంగా ముందుకు రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప,జిల్లా నాయకులు మేకల వెంకటేష్,అసెంబ్లీ మహిళ అధ్యక్షురాలుబాస వరలక్ష్మి, నందిగామ మండల ఉపాధ్యక్షులు నరసింహులు,చౌదర్ గూడా మండల అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్,షాద్ నగర్ టౌన్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి,ఫరూక్ నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్ గ్రామ మహిళలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు. రాసుమల్లెగూడ మహిళా కమిటీ అధ్యక్షురాలుగా నత్తి శివ లీల, ఉపాధ్యక్షులుగా సి రమాదేవి, ప్రధాన కార్యదర్శి సంపంగి శ్యామలమ్మ, కార్యదర్శి చెవుల నరసమ్మ, సహాయ కార్యదర్శి ఫిరంగి నిర్మల, కోశాధికారిమునగపాటి పద్మమ్మ, వనజ కిష్టమ్మ లను ఎన్నుకున్నారు. నాగులపల్లి మహిళా కమిటీ అధ్యక్షురాలు నందిమల్ల విజయలక్ష్మి ఉపాధ్యక్షురాలు బన్నీ లావణ్య,ప్రధాన కార్యదర్శి పోలేపల్లి భాగ్యమ్మ,కార్యదర్శి చాకలి అంజమ్మ, సహాయ కార్యదర్శి అల్లి సంతోష, కోశాధికారి వడ్ల లక్ష్మి లు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మరియు తదితరులు మహిళలు పెద్దలు పాల్గొన్నారు.

# చిన్నారి శ్రీ శిశు మందిర్ విద్యార్థులచే

## అంతర్జాతీయ యోగా దినోత్సవం..

**-పిల్లనగ్రో వుల సంజయ్ యాదవ్ జలపల్లి నరేందర్..**






**ప్రజావినికిడి, (శంషాబాద్):జూన్ 21,** శంషాబాద్ లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఈరోజు అనగా 21 జూన్ 25 శనివారం రోజున 9 గంటలకు 30 నిమిషాలకు పాత పోలీస్ స్టేషన్ దగ్గర చిన్నారి శిశు మందిర్ విద్యార్థులచే అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోవడం జరిగింది. చిన్నారులచే పద్మాసన్,వృక్షాసన్, ప్రాణాయామం, తడాసన్ ధ్యానము మొదలగు ఆసనాలను కొత్త శ్రీనివాస్ సమితి ఉపాధ్యక్షులు చేయించడం జరిగింది అలాగే యోగ ప్రాముఖ్యతను పిల్లనగ్రో వుల సంజయ్ యాదవ్,జలపల్లి నరేందర్ తర్లపల్లి మురళీధర్ గుప్తా పాఠశాల అధ్యక్షులు విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం సుమారు 100 మంది విద్యార్థులతో జరిగింది. ఈ కార్యక్రమంలో పంతులు చెన్నయ్య, శ్యాం కుమార్ గౌడ్, శ్యాంసుందర్ వరకల బాలరాజు, సౌభాగ్యవతి పాఠశాల ప్రధానాచార్యులు ఆచార్యులు శశికళ, మాధవి,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర మరువలేనిది..

### మైలర్ దేవ్ పల్లి డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్..



**ప్రజావినికిడి (రాజేంద్రనగర్):జూన్ 21,**తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర మరువలేనిదని మైలర్ దేవ్ పల్లి డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్దేవ్ పల్లి డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్, మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా వారికి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన నిరంతర కృషిని, ఆయన ధృడ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్రం ఎప్పటికీ మరిచిపోనిదన్నారు. తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిది అన్నారు.తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ గుర్తిండిపోయే వ్యక్తి జయశంకర్ ఉద్యమకారుడి నుండి మహోపాధ్యాయుడి దాకా ఆయన తెలంగాణకు దిక్సూచిగా నిలిచారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సేవలను తెలంగాణ ప్రజలు, భవిష్యత్ తరాలు గుర్తుంచుకునే విధంగా వారి సంకల్ప బలం రాష్ట్ర సాధనకు చేసిన నిర్విరామ కృషి అంచ లంచలుగా ఆశయ ఆలోచనలకు పదును పెడుతూ,రాష్ట్ర సాధనకు ఆయువుపట్టు అయినారు అని ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు నోముల రాము యాదవ్, యూత్ అధ్యక్షులు అక్కేం రఘు యాదవ్, ఎడ్లకాడి సూర్యం, సోమ శ్రీనివాస్ గుప్తా, బండ రాజేష్ యాదవ్, మైసి రెడ్డి,జి రాజు, భాస్కర్, ప్రవీణ్, సరికొండ దుర్గేష్, భూదేవి అరుణ రెడ్డి, చిరంజీవి,చికెన్ రాజు, సునీల్,అశోక్ కుమార్,కార్తీక్ నాగొరె బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పతంజాలి యోగ సమితి వారి ఆధ్వర్యంలో యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్..






ప్రజావినికిడి,(షాద్ నగర్): ప్రపంచమంతా పరిపూర్ణ ఆరోగ్యంతో విశ్వశాంతితో ముందుకు సాగాలన్నదే యోగ దినోత్సవ ఉద్దేశమని ఎమ్మెల్యే తెలిపారు. విశ్వవ్యాప్తంగా వివిధ దేశాల ప్రజలు యోగ విశిష్టతను తెలుసుకొని ప్రతిరోజు యోగ సాధన చేస్తున్నారని తెలిపారు.యోగ మార్గం ఆవిష్కృతమైన భారతదేశంలో ప్రజలందరూ యోగ సాధన చేసి పరిపూర్ణమైన ఆరోగ్యం పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో నేతలు అందే బాబయ్య, శ్రీవర్ధన్ రెడ్డి,పట్టణసిఐ విజయ్ కుమార్,పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య,అగ్గనూర్ బస్వ%శీ%,పానుగంటి శశిధర్, గవ్వయ్య,వెంకటయ్య శ్రీనివాస్,ఇంజుమారి గోపాల్, మున్నా,సుదర్శన్,తుపాకుల శేఖర్, రాయికల్ శ్రీనివాస్,నెహ్రూ నాయక్,కొప్పునూరి ప్రవీణ్,లింగారెడ్డి గూడ అశోక్,వీరశం,తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీ

### విద్యారణ్య ఆవాస విద్యాలయం కార్యదర్శి బొడ్డు శ్రీనివాస్





**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):జూన్ 21,** రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగీర్ నగర పాలక పరిధిలోని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయము శ్రీ శారదాధామము విద్యార్థులు “ఆపరేషన్ సింధూర్” విజయోత్సవ ర్యాలీ బండ్లగూడ జాగీర్ పుర వీధులలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ ప్రారంభ కార్యక్రమములో శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం కార్యదర్శి బొడ్డు శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆపరేషన్ సింధూర్ ద్వారా మన శక్తి సామర్థ్యాలు ప్రపంచానికి తెలిసిపోతుంది. గతములో యుద్ధము అంటే ఆయుధాలతో జరిగేది.కాని ఇవుడు టెక్నాలజితో యుద్ధము జరుగుతుంది.మన స్వదేశీ సాంకేతిక పరిజ్ఞాన శక్తి ప్రపంచానికి తెలిసిపోయిందని తెలిపారు. విద్యార్థులు సైనిక సంగీతముతో బండ్లగూడ జాగీర్ నగర పుర వీధులలో ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ యందు కార్గిల్ లో పాల్గొన్న మాజీ సైనిక అధికారి ప్రస్తుత శ్రీ విద్యారణ్య ఆవాన విద్యాలయము పాలనాధికారి కెప్టెన్ రంగారావు తన అనుభవాలను విద్యార్థులకు వివరించారు.అందరు బాగా చదివి దేశం కోసం సేవ చేయాలని కెప్టెన్ రంగా రావు విద్యార్థులను కోరారు. ర్యాలీలో భాగ్యనగర్ విభాగ్ కార్యదర్శి విరివింటి రవీంద్ర శర్మ ఆవాస విద్యాలయము కార్యదర్శి బొడ్డు శ్రీనివాస్,ఆవాస విద్యాలయము సహ కార్యదర్శి సుదర్శన రెడ్డి, ప్రబంధకారిని సభ్యులు,ఆచార్యులు పాల్గొన్నారు.

# యోగాను భారత్ నుంచి ప్రపంచానికి బహుమతిగా అందించిన మోడీ

### మైలర్ దేవ్ పల్లి జిహెచ్ఎంసి ప్లే గ్రౌండ్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం..

### రాజేంద్ర నగర్ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి..





**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):జూన్ 21,** 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని 11%ష్ట్ర% ఇంటర్నేషనల్ యోగ దే సెలెబ్రేషన్స్ వేడుకల్లో రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి జిహెచ్ఎంసి ప్లే గ్రౌండ్ లో లో ఈ కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అనుభవజ్ఞులైన యోగా గురువుల మార్గదర్శకత్వంలో వేలది మంది యోగాసనాలను ప్రదర్శించారు. ఉట్కటాసనం, తాడాసనం, అర్ధచక్రాసనం, త్రికోణాసనం, వజ్రాసనం, భద్రాసనం, ప్రాణాయామం వంటి ఆసనాలను ప్రదర్శించారు.అదే విధంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ యోగాను భారత్ నుంచి ప్రపంచానికి బహుమతిగా అందించారు.నేడు ప్రపంచవ్యాప్తంగా 200 దేశాలు యోగాను ఆచరిస్తున్నాయి ఆరోగ్యానికి,మానసిక ప్రశాంతతకు,వ్యక్తి అభివృద్ధికి,ఐక్యతకు యోగాను సోపానంగా ఆమోదించాయి ఇది ప్రతి భారతీయుడికి గర్వకారణం ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు యోగాను ప్రతి ఒక్కరం ఆచరిద్దాం అదే విధంగా అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని సందర్భంగా యోగ గురువులను ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమం లో వందలాది మంది పాల్గొని ఘనంగా ఈ కార్యక్రమమని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరి కి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ యోగ గురువులు బిందింగి విమలమ్మ, మర్రి విజయ్ కుమార్, మర్రి ఉమారాణి,పి వి పద్మ లక్ష్మీ, అరువ రాజు,డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్ మాజీ డివిజన్ ప్రెసిడెంట్ ఆడికి జనార్ధన్ డివిజన్ సీనియర్ నాయకులు రావుల భాస్కర్ ఎన్ని శ్రీనివాస్ రెడ్డి మురళీధర్ రెడ్డి సంతు గౌడ్ ఆడికి మహేందర్ తలారి చిన్న మన్మోహన్ రెడ్డి వినయ్ రెడ్డి రమేష్ రెడ్డి జగన్ రమణ బొమ్మరాజు సురేందర్ రెడ్డి జనార్దన్ రెడ్డి శశిధర్ రెడ్డి నరసింహ పుస్తకాల నందు శంకర్ రఘు రవి వల్లూరు శ్రీనివాస్ మధుసూదన్ రెడ్డి మహేందర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి కిరణ్ కురుమూర్తి లక్ష్మి, జయంతి కార్యకర్తలు యువకులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దకాలం భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

### రాష్ట్రంలో ముగిసిన రెవెన్యూ సదస్సులు మూడు విడతల్లో 10వేల రెవెన్యూ సదస్సులు,8.58 లక్షల దరఖాస్తులు స్వీకరణ..

### రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**

దశాబ్దకాలం పాటు బి.ఆర్.ఎస్ పాలనలో విధ్వంసమైన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. స్వరాష్ట్రంలో ఏళ్ల తరబడి తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ఆశయంతో తీసుకువచ్చిన భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని రెవెన్యూ వ్యవస్థలో భూ భారతికి ముందు భూ భారతి తర్వాత స్పష్టమైన మార్పు కనిపిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు ముగిసిన నేపథ్యంలో మంత్రిగారు శనివారం అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,ఆనాటి ప్రభుత్వం ఎంతో గొప్పగా 2020లో తీసుకువచ్చిన ఆర్వోఆర్ చట్టాన్ని తిరగరాసి పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తూ రైతులు కష్టాలు తీర్చడమే ధ్యేయంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామన్నారు

పదేళ్లలో రైతులు పడ్డ కష్టాలు బాధలు వారు ఏవిధమైన సమస్యలను ఎదుర్కొన్నారో చెప్పడానికి ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు. మూడు దశల్లో దాదాపు 10లక్షలకు పైగా భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయన్నారు.



ఏప్రిల్ 14వ తేదీన భూభారతి చట్టాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి చేతుల మీదుగా ఆవిష్కరించుకోవడం జరిగిందని ఆరోజు నుంచే రెవెన్యూ వ్యవస్థలో నూతన శకం ప్రారంభమైందన్నారు. ఈ చట్టాన్ని దశల వారీగా అమలులోకి తీసుకురావడం జరిగిందని మొదటి దశలో ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు 4మండలాల్లో నిర్వహించిన 72 రెవెన్యూ సదస్సుల్లో 12వేల దరఖాస్తులు , తర్వాత రెండవ దశలో మే 5వ తేదీ నుంచి 28 మండలాల్లో నిర్వహించిన 414 సదస్సుల్లో 46 వేల దరఖాస్తులు రాగా సాదాబైనామాల అంశం మినహా సుమారు 60 శాతంపైగా సమస్యలకు పరిష్కారం చూపడం జరిగిందన్నారు.ఈనెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 561 మండలాల్లో 10,239 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించామని ఈ సదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి 8 లక్షల దరఖాస్తులు వచ్చాయని మొత్తంగా మూడు విడతల్లో 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ఇందులో 8.58 లక్షల దరఖాస్తులు వచ్చాయని వివరించారు.

అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67వేలు, భద్రాద్రి కొత్తగూడెం 61వేలు,వరంగల్ 54 వేలు, జయశంకర్ భూపాలపల్లి 48వేలు, నల్గొండ 42 వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

రెవెన్యూ సదస్సులకు ముందురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులను ఇవ్వడం జరిగిందని ఎమ్మార్వో ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఎలాంటి రుసుము లేకుండా దరఖాస్తులను స్వీకరించారని తెలిపారు. స్వీకరించిన వాటికి రశీదులను అందజేయడం జరిగిందన్నారు. వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగిందని, మిగిలిన వాటిని కూడా త్వరితగతిన నమోదు చేయాలని అధికారులకు సూచించారు.

## ఎడ్‌సెట్ ప్రవేశ ఫలితాలు విడుదల

హైదరాబాద్, **జూన్21 ప్రజావినికిడి:** బీఈడీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన తెలంగాణ ఎడ్‌సెట్ ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, కాకతీయ వర్సిటీ ఉపకులపతి కె.ప్రతాప్‌రెడ్డి తదితరులు ఫలితాలను విడుదల చేశారు. 32,106 మంది ఎడ్‌సెట్ పరీక్ష రాయగా 30,944 మంది (96.38శాతం) ఉత్తీర్ణత నమోదైంది. ఫస్ట్ ర్యాంక్ గణపతిశాస్త్రి(హైదరాబాద్) 126 మార్కులు, రెండో ర్యాంకు శరత్‌చంద్ర (హైదరాబాద్) 121 మార్కులు, మూడో ర్యాంకు నాగరాజు (వరంగల్) 121 మార్కులు సాధించారు.

## మరోమారు ప్రణీత్ రావు విచారణ

హైదరాబాద్,: **జూన్21 ప్రజావినికిడి:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావును జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారులు మరోసారి విచారించారు. 5 గంటల పాటు ప్రణీత్ రావును సుదీర్ఘంగా ప్రశ్నించారు. ఉదయం 11గంటలకు హాజరయిన ప్రణీత్ రావు...విచారణ ముగిసిన తర్వాత సాయంత్రం 4గంటలకు తిరిగి వెళ్లిపోయారు. ఎవరి ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశారు, అప్పటి పోలీసు ఉన్నతాధికారుల ప్రమేయం ఈ వ్యవహారంలో ఏ మేరకు ఉందనే కోణాల్లో విచారణ కొనసాగినట్లు సమాచారం.

## మంత్రిగా అడ్లూరి బాధ్యతల స్వీకరణ



హైదరాబాద్, **జూన్21 ప్రజావినికిడి:**ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ సచివాలయంలో శనివారం సర్వమత ప్రార్థనల అనంతరం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమానికి సంబంధించిన దస్త్రాలపై తొలి సంతకం చేశారు. దివ్యాంగుల స్వయం ఉపాధి యూనిట్లకు రూ.5 కోట్లు మంజూరు చేశారు. దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలకు రూ.3.55 కోట్ల రివాల్వింగ్ ఫండ్ విడుదలకు ఆమోదం తెలిపారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి ఎస్సీ లబ్ధిదారుల సంఖ్య 210 నుంచి 500కి పెంచారు. గిరిజన విద్యా సంస్థల మరమ్మతులకు రూ.79.61 కోట్లు, గిరిజన మినీ గురుకులాల నిర్వహణకు రూ.17.18 కోట్లు, మేడారం జాతర మిగిలిన పనులకు రూ.44.5 కోట్లు మంజూరు చేశారు.జేఈఈ, నీట్‌లో ప్రతిభ కనబరిచిన 100 మంది గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన తొలి కార్యక్రమంగా గౌలిదొడ్డిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన హాస్టల్‌లోని బాలికలతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి వారితో మాట్లాడారు. ఐఐటీ, జేఈఈతో పాటు మెడిసిన్ సీట్లు సాధించిన విద్యార్థులకు ల్యాప్‌టాపలు బహూకరించారు. ఫోన్ మిత్రను మంత్రి స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు కేటాయించిన కార్డును స్వైప్ చేసి తల్లిదండ్రులతో మాట్లాడారు.

# మీరు జాతిపితా అంటే మిమ్మల్ని ప్రజలు ఉరితీసే రోజు వస్తుంది..!

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంచలన వ్యాఖ్యలు..**

**షాద్ నగర్ లో ఘనంగా తెలంగాణ సిద్ధాంతకర్త దివంగత ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి..**

**జేఏసీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించిన జర్నలిస్టుల బృందం..**

**ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు బిజెపి నేతలు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి అందే బాబయ్య నివాళి..**

**కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగుల నివాళి..**







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
దేశ స్వాతంత్రం కోసం అహర్నిశలు పోరాడిన గాంధీజీ జాతిపిత అయ్యారని ఆయన తర్వాత తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో కృషి చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త దివంగత ప్రొఫెసర్ జయశంకర్ సార్, దివంగత కొండా లక్ష్మణ్ బాపూజీ లు మన జాతిపితలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. తెలంగాణ జాతిపిత మరెవరు కాలేరని అలా ఎవరైనా చెప్పుకొని తిరిగితే ప్రజలు ఉరితీసే రోజు వస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న జయశంకర్ విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘనంగా నివాళులు అర్పించారు. షాద్ నగర్ జేఏసీ నేత జనార్ధన్ ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, జేఏసీ నాయకులు, స్థానిక జర్నలిస్టులు ఉద్యోగస్తులు తదితరులు జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. తెలంగాణ కోసం తన జీవిత సర్వస్వాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అనేక ఉద్యమకారులకు గత ప్రభుత్వం అన్యాయం చేసిందని అన్నారు. తెలంగాణ ప్రజల కోరికను మన్నించి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని అప్పటి బిజెపి నాయకురాలు సుష్మా స్వరాజ్ మద్దతు తెలిపారని ఎన్నో ఆశలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబ పాలన,దౌర్జన్యం, అక్రమాలు, అన్యాయాలు జరిగాయని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుని దాచుకున్నారన్నారు. కలలుగన్న తెలంగాణను కెసిఆర్ తన కుటుంబమయం చేసి జాతిపితగా చరిత్రకి ఎక్కాలని చూస్తే ప్రజలు సహించారని ఏదో ఒక రోజు అమరవీరుల స్తూపం సాక్షిగా ఉరి తీసే రోజు వస్తుందని ఘాటుగా స్పందించారు.జనం దృష్టిలో తెలంగాణ జాతిపితలు ఇద్దరే ఇద్దరని కొండ బాపూజీ లక్ష్మణ్,అదేవిధంగా సిద్ధాంతకర్త జయశంకర్ అని పేర్కొన్నారు. ఉద్యమకారులు చూపిన ఆశయాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.

**జయశంకర్ ఆశయాలను పాటిద్దాం బిజెపి నేతలు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి,అంతే బాబయ్య**

తన జాతి అస్తిత్వం ఏకైక లక్ష్యంగా జాతిని జాగృతి చేస్తూ,ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ,సమాజ దుఃఖాన్ని తన దుఃఖంగా మలుచుకున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి,అందే బాబయ్యలు కొనియాడారు. మీడియాతో వారు మాట్లాడుతూఎటువంటి ప్రలోభాలకు లొంగక ఆరు దశాబ్దాల పాటు ఉద్యమ జ్వాలను ఆరిపోనివ్వకుండా తన అక్షర స్వేదాన్ని, వాక్పటిమను వాద్యంగా మార్చి నీళ్ల నుండి నిప్పును పుట్టించి యావత్ ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి. ఆ జాతికి జాతిపితగా ప్రజల గుండెల్లో నిలిచిపోతారని అలా తెలంగాణ తల్లి గర్భ శుక్తి ముక్తాఫలంగా లభించి తెలంగాణ జాతిపితగా తెలంగాణ ప్రజల హృదయాంతరాలచే ప్రశంసలందుకున్న వ్యక్తి ఆచార్య జయశంకర్ సార్ అని కొనియాడారు.

**జయశంకర్ ఆశయాల శిరోధార్యం - జేఏసీ నేత జనార్ధన్**

పుట్టుక నీది చావు నీది బతుకంతా తెలంగాణాది అనే వాక్యాలు సరిగ్గా సరిపోయిన ఏకైక వ్యక్తి ఆచార్య జై శంకర్ సార్ అని షాద్ నగర్ జెఏసీ నేత జనార్ధన్ కొనియాడారు.జేసీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్, బిజెపి, ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు, జయసి నాయకులు ఇంకా ఇతర ప్రజా సంఘాలకు,తెలంగాణ ఉద్యమకారులకు అందరికీ జనార్ధన్ కృతజ్ఞతలు తెలిపారు. జయశంకర్ ఆశయాలే తమకు శిరోధార్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు ఎల్ మోహన్ రెడ్డి, కెపి, అప్సర్,శ్రీనివాస్, రమేష్,శ్రీకాంత్,ఖాజా సోహేల్,సమీ తదితరులు ఉన్నారు.

జేఏసీ ఆధ్వర్యంలో నివాళులర్పించిన వారిలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, బీజేపీ నేతలు శ్రీవర్ధన్ రెడ్డి,అందేబాబయ్య, స్థానిక జర్నలిస్టులు ఎల్ మోహన్ రెడ్డి,కెపి, అప్సర్,శ్రీనివాస్, ఖాజా సోహేల్,సమీ, కాంగ్రెస్ పార్టీ నేతలు పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు వెంకట్ రాంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నేతలు రఘు నాయక్, ఆగిర్యాల కృష్ణ రెడ్డి, చల్ల శ్రీకాంత్ రెడ్డి,బాలరాజు గౌడ్, ఇబ్రహీం,పురుషోత్తం రెడ్డి,జాంగారి రవి, మసూద్ ఖాన్,ఎలికట్ట శ్రీశైలం,పులి మామిడి రాజేష్ గౌడ్,శ్రీనాథ్, వంశీ గౌడ్,ఆర్ల యాదయ్య,గంట్లవెల్లి సుమన్ నాయక్, సింగపగ జంగయ్య,మహిళా నేతలు అనసూయ, చంద్రకళ,షాద్ నగర్ జేఏసీ నేతలు జనార్ధన్,మార్కెట్ కమిటీ డైరక్టర్ కరణకర్,నక్క బాలరాజు,రామ రావు,అర్జునప్పా ఎం.వెంకట్ రెడ్డి, పోలే శ్రీహరి,అర్జున్ కుమార్, టెలిఫోన్ వెంకటయ్య, నర్సింహులు, నాయకులు చిన్న, కుమార్ నాయక్, లింగారెడ్డి గూడ అశోక్, అన్నారం బాలు నాయక్,అర్జున్ లక్ష్మన్, మధుర పూర్ శ్రీనివాస్,రంగం పల్లి శ్రీనివాస్ యాదవ్, పద్మరం వెంకటేష్ యాదవ్,గంగనమోని సత్యయ్య,ఓరుగంటి రమేష్,బీరప్ప, మంచిర్యల అశోక్, రోమియో రమేష్, శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని మనం పరిరక్షిస్తే పర్యావరణం మనల్ని కాపాడుతుంది...

**సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి..**

**షాద్ నగర్ కోర్ట్ కాంప్లెక్స్ లో ఘనంగా అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవం వేడుకలు..**

**యోగ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జ్ స్వాతి రెడ్డి జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి**

**కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు కోర్టు సిబ్బంది..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**యోగా దినోత్సవం సందర్భంగా కోర్టు కాంప్లెక్స్ లో మొక్కలు నాటిన జడ్జిలు, న్యాయవాదులు, మరియు కోర్టు సిబ్బంది.

పర్యావరణాన్ని మనం పరిరక్షిస్తే పర్యావరణం మన జీవితాలను కాపాడుతుందని అంతర్జాతీయ 11వ యోగ దినోత్సవం సందర్భంగా పట్టణ సీనియర్ సివిల్ జడ్జ్ స్వాతి రెడ్డి అందరికీ సూచించారు. పట్టణ న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాలరావు ప్రధాన కార్యదర్శి గుండుబావి శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్ లో అంతర్జాతీయ 11వ యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి లతో పాటు పట్టణ పలువురు న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొని యోగా శిక్షకురాలు రాధిక ఆధ్వర్యంలో పలు యోగాసనాలు సాధన చేశారు.ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి మరియు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కొత్త రవిలు న్యాయవాద వృత్తిలో న్యాయవాదులకు చాలా మానసిక సంఘర్షణ ఉంటుందని,కేసులు పరిష్కరించే విషయంలో,తమ తమ కక్షిదారులకు న్యాయం జరిగేలా చూసే విషయంలో చాలామంది న్యాయవాదులు మానసిక సంఘర్షణకు లోనవుతూ, అనారోగ్యవంతులవుతుంటారని అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్క న్యాయవాది యోగాసనాలు సాధన చేసి,ధ్యానం చేయడం అలవాటు చేసుకోవడం వలన మానసిక సంఘర్షణలు తొలగి పరిపూర్ణ ఆరోగ్యవంతులు కావడంలో సఫలీకృతులు కావాలని, కోర్టు కాంప్లెక్స్ లో పర్యావరణ పరిరక్షణ కోసం న్యాయవాదులు చేస్తున్న కృషి అమోఘమని, పర్యావరణాన్ని పరిరక్షిస్తే అది మనల్ని సంరక్షిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా జడ్జిలు న్యాయవాదులు కోర్టు సిబ్బంది కోర్టు కాంప్లెక్స్ లో పలు మొక్కలను నాటారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జెస్ స్వాతి రెడ్డి ప్రిన్సిపల్ జూనియర్ తో పాటు పట్టణ న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాలరావు మరియు ప్రధాన కార్యదర్శి గుండుబావి శ్రీనివాస్ రెడ్డి లతోపాటు పట్టణానికి చెందిన పలువురు న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు,కోర్టు సిబ్బంది పాల్గొని అంతర్జాతీయ యోగా దినోత్సవం దిగ్విజయం చేయడం పట్ల న్యాయవాద బార్ అసోసియేషన్ కమిటీ సంతోషం వ్యక్తం చేశారు.

# యోగా డే సక్సెస్ కావడం ఆనందదాయకం

**కలెక్టర్ కృషిని అభినందించిన సిఎం చంద్రబాబు**

అమరావతి,: విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. యోగా డేను ఘనంగా నిర్వహించడంలో కీలకపాత్ర పోషించారని అభినందించారు. యోగా డే నిర్వహణలో కలెక్టర్ కృషి, ప్రణాళిక అమలుకు సీఎం కితాబిచ్చారు. కార్యక్రమం విజయవంతం కావడంలో అధికారులు కీలక పాత్ర పోషించారని, కూటమి నేతలు సమన్వయంతో పనిచేశారని కొనియాడారు. ఇవాళ విశాఖలో నిర్వహించిన యోగాంధ్ర వేడుకలో 3,02,087 మంది పాల్గొన్నారని ప్రభుత్వం నిర్ధారించింది. ఒకేసారి రెండు గిన్నీస్ రికార్డులు సృష్టించటం ఇదే ప్రథమమని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రజా చైతన్యంతోనే ఈ విజయం సాధించామని హర్షం వ్యక్తంచేశారు. ప్రకృతి కూడా కరుణించిందన్నారు. 20రోజుల క్రితం వర్షం పడుతుందనే సమాచారంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని వివరించారు. ఇంత పెద్ద వేడుకను చిన్న ఇబ్బంది కూడా లేకుండా సాంకేతికత సాయంతో విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖ సాగర తీరంలో ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా సందర్భంగా వైజాగ్ సాగర తీరంలో ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 'యోగాంధ్ర' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రసగించారు. యోగా విశిష్టతపై మాట్లాడారు. యోగాను ప్రపంచానికి పరిచయం చేసిందే ప్రధాన మంత్రి మోదీ అని.. ఆయన కృషి వల్లే ఈ రోజు 130 దేశాలు యోగా డే నిర్వహిస్తున్నాయని అన్నారు. హిస్టరీ రాయాలన్న..ఏ రికార్డు బ్రేక్ చేయాలన్న మోదీకే సాధ్యమంటూ ప్రధానిపై ప్రశంసల జల్లు కురిపించారు.

# కొనసాగుతున్న రైతుభరోసా నగదు జమ

## 9ఎకరాల వరకు ఉన్నవారికి నగదు బదిలీ

హైదరాబాద్, **జూన్21 ప్రజావినికిడి:** అన్నదాతలను ఆర్థికంగా ఆదుకునేందుకు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ప్రవేశపెట్టి నగదును జమ చేస్తోంది. ఈ ప్రక్రియలో భాగంగా 9 ఎకరాల వరకు ఉన్న రైతులకు నగదు జమ అయ్యింది. రైతు భరోసాలో భాగంగా రైతుల ఖాతాల్లో ప్రభుత్వం నిధులు జమ చేస్తోంది. గత కొద్దిరోజుల నుంచి ఎకరాల వారీగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయి. శుక్రవారం 7 ఎకరాల వరకు పొలం ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి. ఇందుకోసం ప్రభుత్వం 905.89 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి తుమ్మల తెలిపారు.

శనివారం 9 ఎకరాల వరకు పొలం ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి. ప్రభుత్వం ఇప్పటి వరకు 66.19 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసింది. గురువారం నాడు 4,43,167 మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేసింది. భూమి పరంగా .. 106 లక్షల ఎకరాలకు పంట సహాయం అందించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

-------------

# జనాభా పెరుగుదలే అభివృద్ధికి ఆటంకం

## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి



న్యూఢిల్లీ, **జూన్21 ప్రజావినికిడి:**ర్థికంగా దేశం బలపడకపోవడానికి దేశ జాభా కారణమని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అభిప్రాయపడ్డారు. తలసరి ఆదాయం విషయంలో ప్రపంచంలో తొలి పది దేశాల్లో భారత్ ఎందుకు లేదని అడిగిన ఓ ప్రశ్నకు స్పందిస్తూ.. దేశ జనాభా ఇందుకు కారణమన్నారు. జనాభా నియంత్రణను భాషా లేదా మతపరమైన సమస్యగా కాకుండా ఆర్థిక సమస్యగా చూడాలన్నారు. చాలా అభివృద్ధి జరుగుతున్నా.. ఫలితాలు మాత్రం అందరికీ అందడం లేదన్నారు. ఇందుకు జనాభా పెరుగుదలే కారణమన్నారు. గత రెండు పర్యాయాల్లో మోదీ ప్రభుత్వం సాధించిన అనేక విజయాలను ఈ సందర్భంగా గడ్కరీ ప్రస్తావించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తన పాత్రపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత 11 ఏళ్లలో చూసింది కేవలం న్యూస్ రీల్ మాత్రమేనని, అసలైన సినిమా ఇంకా మిగిలే ఉందని వ్యాఖ్యానించారు. ఏదేమైనా తాను చేయాల్సిన పనులను పార్టీ నిర్ణయిస్తుందని, ఏ బాధ్యతలు అప్పగించినా నిర్వర్తించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. 'ఇప్పటివరకు చూసిందంతా న్యూస్ రీల్ మాత్రమే. అసలైన సినిమా ఇంకా ప్రారంభం కాలేదు. కార్యకర్తలు ఏం చేయాలి, బాధ్యతలు ఏంటనే విషయాన్ని పార్టీ నిర్ణయిస్తుంది. పార్టీ అప్పగించిన బాధ్యతలను నేను నిర్వర్తిస్తా. ఇటీవల రోడ్ల పనుల కంటే వ్యవసాయం ఇతర సామాజిక కార్యక్రమాలపై నేను ఎక్కువగా దృష్టి సారిస్తున్నా' అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. 11ఏళ్ల మోదీ పాలన గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన గడ్కరీ.. విదర్భలో రైతుల ఆత్మహత్యలను ఆపేందుకు కృషి చేయాలన్నదే తన కోరిక అన్నారు.

----

# ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంపై కేంద్ర ప్రభుత్వ మౌనం దౌత్య వైఫల్యమని సోనియా విమర్శ



**జూన్21 ప్రజావినికిడి:**
ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు, యుద్ధ వాతావరణంపై భారత ప్రభుత్వం అనుసరిస్తున్న మౌన వైఖరిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ విమర్శించారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దౌత్యపరమైన వైఫల్యంగా కనిపిస్తోందని ఆమె అభిప్రాయపడ్డారు. ఇది భారత దేశం యొక్క నైతిక, వ్యూహాత్మక సంప్రదాయాలకు విరుద్ధంగా ఉందని ఆమె పేర్కొన్నారు.టెహ్రాన్‌పై టెల్ అవీవ్ చేస్తున్న దాడులను సోనియా గాంధీ తీవ్రంగా ఖండించారు. ఇవి చట్టవిరుద్ధమైన చర్యలని, సార్వభౌమాధికారంపై జరిగిన దాడిగా ఆమె అభివర్ణించారు. ఇజ్రాయెల్ చర్యల వల్ల ప్రాంతీయంగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తతలు పెరుగుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరహా ఘర్షణలు అస్థిరతను మరింత పెంచి, కొత్త వివాదాలకు దారితీస్తాయని ఆమె హెచ్చరించారు.ఇరాన్, అమెరికా దేశాల మధ్య అణు ఒప్పందంపై చర్చలు జరుగుతున్న సమయంలో టెల్ అవీవ్, టెహ్రాన్‌లోని అణు కేంద్రాలపై దాడులు చేయడం సమర్థనీయం కాదని సోనియా గాంధీ అన్నారు. గాజాలో ఇజ్రాయెల్ సృష్టిస్తున్న మారణహోమంలో 55,000 మందికి పైగా పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గాజా ప్రాంతం కరవు కోరల్లో చిక్కుకుని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గాజాలో జరిగిన విధ్వంసం వంటి పరిస్థితులు ఇరాన్‌లో పునరావృతం కాకుండా చూడాలని, భారత ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.భారతదేశానికి ఇరాన్, ఇజ్రాయెల్‌తో సుదీర్ఘకాలంగా దౌత్య సంబంధాలు ఉన్నాయని సోనియా గాంధీ గుర్తు చేశారు. ఇటీవలి న్యూఢిల్లీ, టెల్ అవీవ్ మధ్య రక్షణ, వాణిజ్యం, నిఘా రంగాల్లో సహకారం పెరిగినప్పటికీ, టెహ్రాన్‌తో భారత్‌కు చారిత్రక, నాగరిక, వ్యూహాత్మక బంధాలు కొనసాగుతున్నాయని ఆమె స్పష్టం చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించడానికి, యుద్ధ వాతావరణాన్ని నివారించడానికి భారత ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆమె కోరారు.ఈ నేపథ్యంలో, ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయంలో ఇరాన్ దౌత్యవేత్త మొహమ్మద్ జావాద్ హొస్సేనీ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇజ్రాయెల్ దురాక్రమణను భారత్‌తో సహా ప్రపంచ దేశాలు ఖండించాలని ఆయన కోరారు. ఇజ్రాయెల్ అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తూ తమ దేశంలోని కీలక ప్రాంతాలను ధ్వంసం చేస్తోందని హొస్సేనీ ఆరోపించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# కాంతారావు కుమారుడికి యండమూరి సాయం



ఇటీవలి కాలంలో చాలా మంది సినీ ప్రముఖులు ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మనం చూస్తున్నాం. ఎవరైన ఆపదలో ఉన్నారంటే వెంటనే స్పందిస్తున్నారు. తాజాగా దివంగత నటుడు కాంతారావు కుమారుడు రాజేశ్వరరావుకి ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ రూ.లక్ష ఆర్థిక సాయం చేశారు. ఇటీవల యండమూరికి రఘుపతి వెంకయ్య అవార్డు అందించింది తెలంగాణ ప్రభుత్వం. ఇందులో ఓ లక్ష రూపాయలు తీసి కాంతారావు కుమారుడికి అందజేశారు యండమూరి. అయితే అవార్డ్ అందుకునే సమయంలోనే తాను ఈ బహుమతిలోని కొంత మొత్తాన్ని సేవా కార్యక్రమాలకి వినియోగిస్తానని చెప్పారు. ఇందులో భాగంగా కడపకు చెందిన ఆర్తి ఫౌండేషన్‌కు రూ.3లక్షలు, శ్రీకాకుళంలో పేద, అనాథ విద్యార్థులకు సాయం చేసే అభయం ఫౌండేషన్‌కి రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. ఇక కాంతారావు కుమారుడి కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఆయన రాజాని తన ఇంటికి పిలిపించుకుని రూ.లక్ష చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా యండమూరి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కాంతారావు గారి పేరుమీద అవార్డు ఇస్తుందని తెలిసి ఫంక్షన్‌కి రమ్మని వారి కుటుంబానికి వెయ్యి రూపాయలు పంపాను. అయితే కాంతారావు గారి కుమారుడు ఇంటి అద్దె కూడా కట్టలేని పరిస్థితిలో ఉన్నాడని తెలిసి చాలా బాధపడ్డాను. అందుకే అవార్డ్ అందుకున్న వెంటనే ఇంటికి పిలిచి లక్ష అందించాను అని తెలిపారు. సినిమాల్లో శత్రువులపై కత్తి దూసి తన అద్భుత విన్యాసాలతో ప్రేక్షకులని ఎంతగానో అలరించేవారు కాంతారావు. వెండితెరపై ఓ వెలుగు వెలిగిన ఆయన చివరి దశలో అంతా పోగొట్టుకున్నారు. ఇక కాంతారావు చనిపోయాక కుటుంబ పరిస్థితి దారుణంగా మారింది. గద్దర్ సినీ అవార్డుల సందర్భంగా టీఎస్ కాంతారావు పేరుతో అవార్డును హీరో విజయ్ దేవరకొండకి అందజేసిన విషయం తెలిసిందే.




# నా బాడీ నా ఇష్టం

## : శృతిహాసన్

కమల్ హాసన్ గారాల పట్టి శృతి హాసన్ ఎంత స్ట్రైట్ ఫార్వార్డ్ అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తనకు సంబంధించిన ఏ విషయం అయిన నిర్మొహమాటంగా చెప్పేస్తుంది. మల్టీ టాలెంటెడ్ అయిన శృతి హాసన్ టీనేజ్‌లో ఉన్నప్పుడే సింగర్‌గా కెరీర్‌ను మొదలు పెట్టింది. ఆ తర్వాత స్వయంగా ఎన్నో ఆల్బమ్‌లను కూడా రూపొందించింది. ఈ క్రమంలోనే 'హే రామ్' అనే చిత్రంలో చిన్న పాత్రతో నటిగా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ లక్ అనే హిందీ చిత్రంలో నిపించింది. ఇక, తెలుగులో వచ్చిన 'అనగనగా ఓ ధీరుడు'తో శృతి హీరోయిన్‌గా జర్నీని స్టార్ట్ చేసింది. అయితే పవన్ కళ్యాణ్ సరసన నటించిన గబ్బర్ సింగ్ చిత్రం శృతి హాసన్ ఫేట్‌ని మార్చేసింది అని చెప్పాలి. కుర్ర హీరోలతోనే కాకుండా సీనియర్ హీరోలతో కూడా శృతి హాసన్ సినిమాలు చేస్తుంది. ఆ మధ్య ప్రభాస్‌తో 'సలార్', బాలకృష్ణతో 'వీరసింహారెడ్డి', చిరంజీవితో 'వాల్తేరు వీరయ్య' మూవీలతో హ్యాట్రిక్ హిట్లు కొట్టింది. త్వరలో సలార్2తో సందడి చేయనుంది. అయితే కెరీర్ పరంగా శృతికి పెద్ద సమస్యలేమి లేవు కాని పర్సనల్ లైఫ్‌లోనే డిస్టబెన్స్ ఎక్కువ అవుతుంది. అప్పట్లో విదేశీ గాయకుడు మైకేల్ కోర్సలేతో డేటింగ్ చేసిన ఈ అమ్మడు అతడిని కమల్ హాసన్‌కు పరిచయం కూడా చేసింది. దాంతో శృతి హాసన్, మైకేల్ కోర్సలే పెళ్లి చేసుకుంటారని అంతా అనుకోగా, కొద్ది రోజులకే వీళ్లు బ్రేకప్ చెప్పుకున్నారు. మైకేల్‌తో విడిపోయిన తర్వాత శృతి హాసన్.. డూడుల్ ఆర్టిస్టు అయిన శాంతను హజారికాతో ప్రేమాయణం కొనసాగించింది. అతడితో ఎంజాయ్ చేసిన ఫొటోలు అన్ని కూడా సోషల్ మీడియాలో షేర్ చేసేది. అతడితో రొమాంటిక్‌గా గడిపింది. కాని ఎందుకో ఏమో శాంతనుకు శృతి హాసన్ బ్రేకప్ చెప్పేసింది. అయితే తాజాగా శృతి హాసన్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేసింది. టీనేజ్ లో ఉన్నప్పుడు నా ముక్కు నాకు నచ్చకపోవడంతో 'సర్జరీ' చేయించుకున్నాను అని తెలిపింది. ఇక ముఖం మరింత అందంగా కనిపించేందుకు పిల్లర్స్ కూడా వాడాను. కొంత మంది వీటిని బయటకి చెప్పుకోవడానికి ఇష్టపడరు. కానీ నేను అలా కాదు నా నాబాడీ నా ఇష్టమన్నారు శృతిహాసన్.



# వరుస సినిమాలతో ప్రియాంక మోహన్ బిజీ

ప్రియాంక మోహన్.. స్టార్ హీరోలతో వరుసగా సినిమాలు చేస్తోంది ఈ అమ్మడు. పేరుకు మలయాళ నటినే అయినా పక్కింటమ్మాయిలా కనిపిస్తూ తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరవవుతోంది. తన అందం, అభినయంతో టాలీవుడ్ లో క్రమంగా స్టార్ హీరోయిన్ గా ఎదుగుతోంది. కెరీర్ ప్రారంభంలోనే నాని, శర్వానంద్ లాంటి ప్రామిసింగ్ హీరోలతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంది. ఈ అందాల తార ఇప్పుడు ఏకంగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సినిమాలో హీరోయిన్ ఛాన్స్ కొట్టేసింది. స్టైలిష్ డైరెక్టర్ సుజిత్ తెరకెక్కిస్తోన్నతెరకెక్కిస్తోన్న ఓజీలో ఈ బ్యూటీనే మెయిన్ హీరోయిన్ గా ఎంపికైంది ప్రియాంక మోహన్. చివరిగా సరిపోదా శనివారంతో బ్లాక్ బస్టర్ మూవీని ఖాతాలో వేసుకుంది ప్రియాంక అరుళ్ మోహన్. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉండే ఆమె రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. మొన్నటివరకు గ్లామర్ డోస్ కు దూరంగా ఉండే ఈ అమ్మడు ఇప్పుడు తన బ్యూటీ ఫుల్ ఫొటోలతో అభిమానులను మెప్పిస్తుంది. 2019లో కన్నడ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది ప్రియాంక మోహన్. అదే సంవత్సరం న్యాచురల్ స్టార్ నాని 'గ్యాంగ్ లీడర్' సినిమాతో తెలుగు సినిమాకు పరిచయమైందీ అందాల తార. ఆతర్వాత శర్వానంద్ తో శ్రీకారం సినిమాలో నటించింది. ఆతర్వాత టాలీవుడ్ లో గ్యాప్ ఇచ్చింది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు అభిమానులను కవ్విస్తున్నాయి. చీరకట్టులో అందాలు ఒలకబోస్తూ క్రేజీ ఫోటోలను పంచుకుంది. ఈ ఫోటోల పై నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. అమ్మడి అందాలను పొగుడుతూ కామెంట్స్ చేస్తున్నారు.

# డ్రగ్స్‌పై మలయాళ ఇండస్ట్రీ కీలక నిర్ణయం

మలయాళ ఫిల్మ్ ఇండస్ట్రీలో మాదకద్రవ్యాల దుర్వినియోగానికి అడ్డుకట్ట వేసేందుకు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇకపై చిత్ర నిర్మాణంలో పాలుపంచుకునే ప్రతి ఒక్కరూ, డ్రైవర్ల నుండి సూపర్ స్టార్స్ వరకు, షూటింగ్ సమయంలో మాదకద్రవ్యాలను ఉపయోగించబోమని హామీ ఇస్తూ అఫిడవిట్‌పై సంతకం చేయాల్సి ఉంటుంది. ఈ కొత్త నిబంధన జూన్ 26 నుండి అమలులోకి రాబోతుంది. ఇదే రోజున మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం జరుపుకోబోతున్నారు ఇటీవల చిత్ర పరిశ్రమలో చోటుచేసుకున్న డ్రగ్స్ సంబంధిత అరెస్టులు, పలువురు నటులు, సిబ్బంది సభ్యులు పట్టుబడటంతో ఈ కఠిన చర్యలకు ఉపక్రమించినట్లు ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ వెల్లడించింది. షూటింగ్ సెట్లు, లొకేషన్లు మరియు పోస్ట్-ప్రొడక్షన్ కార్యకలాపాల్లో డ్రగ్స్ లేని వాతావరణాన్ని సృష్టించడమే తమ లక్ష్యమని అసోసియేషన్ పేర్కొంది. ఈ నిర్ణయంపై ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ మలయాళ చిత్ర పరిశ్రమలోని అన్ని విభాగాలతో విస్తృతంగా చర్చలు జరిపింది. డ్రగ్స్ లేని పరిశ్రమను కోరుకుంటూ అందరూ ఈ చర్యకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అసోసియేషన్ ఆఫ్ మలయాళ మూవీ ఆర్టిస్ట్స్ కూడా ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చే అవకాశం ఉంది.

# మాస్ మహారాజ రవితేజ బ్లాక్ బస్టర్ మిరపకాయ్ జులై 11న రీ రిలీజ్..!!



ప్రజావినికిడి,(హైదరాబాద్):
మాస్ మహారాజ రవితేజ మళ్లీ తన అభిమానులకు ఫుల్టూ ఎంటర్‌టైన్‌మెంట్ మూవీని అందించేందుకు రెడీ అయ్యాడు. రవితేజ నటించిన 'మిరపకాయ్' మూవీ గురించి అందరికీ తెలిసిందే. ఈ సినిమాను దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కించగా, ఈ సినిమాలో రవితేజ యాక్టింగ్‌కు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇప్పుడు ఈ సినిమాను రీ-రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ రెడీ అవుతోంది. జులై 11న 'మిరపకాయ్' చిత్రాన్ని రీ-రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. హనుమాన్ మీడియా ఈ సినిమాను రీ రిలీజ్ చేస్తున్నారు, ఈ సినిమాలో అందాల భామ రిచా గంగోపాధ్యాయ్, దీక్షా సేత్ హీరోయిన్లుగా నటించగా, రమేష్ పుప్పల ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేశారు. థమన్ ఈ సినిమాకు సంగీతాన్ని అందించారు. 'మిరపకాయ్'మూవీ రీ-రిలీజ్ కోసం అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఇటీవల రవితేజ నటించిన నా ఆటోగ్రాఫ్ స్వీట్ మెమోరీస్ చిత్రం విడుదలై మంచి ఓపెనింగ్స్ ను రాబట్టుకుంది, అదే తరహాలో మిరపకాయ్ సందడి చేయబోతోంది.

# 'హరిహర వీరమల్లు' కొత్త రిలీజ్ డేట్..




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'హరిహర వీరమల్లు' పార్ట్ 1 విడుదల తేదీపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ఈ సినిమాను జులై 24వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ తాజాగా అధికారికంగా ప్రకటించింది. దీంతో అభిమానుల సుదీర్ఘ నిరీక్షణకు ముగింపు పలికినట్లయింది. వాస్తవానికి ఈ చిత్రం ఈనెల 12న విడుదల కావాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. 'హరిహర వీరమల్లు: పార్ట్ 1- స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో రానున్న ఈ సినిమాలో పవన్ కల్యాణ్ మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన చారిత్రక యోధుడి పాత్రలో కనిపించనున్నారు. సినిమా ప్రారంభమైనప్పటి నుంచి పలుమార్లు విడుదల వాయిదా పడుతూ వచ్చింది. పవన్ రాజకీయాల్లో బిజీ కావడం, తదితర కారణాల వల్ల సినిమా చిత్రీకరణ ఆలస్యమైంది. మొదట క్రిష్ దర్శకత్వంలో కొంత భాగం చిత్రీకరణ జరుపుకున్న ఈ సినిమా బాధ్యతలను ఆ తర్వాత నిర్మాత ఏఎం రత్నం కుమారుడు జ్యోతికృష్ణ చేపట్టారు.
సినిమా చిత్రీకరణ ఆలస్యం కావడం, సెట్స్ పై ఎక్కువ కాలం ఉండటంతో నిర్మాతపై ఆర్థిక భారం పడిందని భావించిన పవన్, తాను అడ్వాన్స్ గా తీసుకున్న పారితోషికాన్ని పూర్తిగా వెనక్కి ఇచ్చేసినట్లు సమాచారం. అంతేకాకుండా, తన బిజీ షెడ్యూల్ మధ్య కూడా సినిమా కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. రాత్రి 10 గంటలకు డబ్బింగ్ పనులు మొదలుపెట్టి, ఏకధాటిగా నాలుగు గంటల్లో పూర్తి చేశారని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాలోని 'అసుర హననం' పాటలో వచ్చే పోరాట సన్నివేశాలను పవన్ కల్యాణే స్వయంగా డిజైన్ చేశారని దర్శకుడు జ్యోతికృష్ణ గతంలో ఒక సందర్భంలో వెల్లడించారు. ఈ పాత్ర కోసం పవన్ మార్షల్ ఆర్ట్స్ లో ప్రత్యేక శిక్షణ కూడా తీసుకున్నారు. ఈ పీరియాడికల్ యాక్షన్ చిత్రంలో నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి బాణీలు అందిస్తున్నారు. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా మొదటి భాగం విడుదలకు సిద్ధమవడంతో అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగాయి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613